ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 259 | ఆదివారం 17-05-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

## ప్రజల మనిషి

# రేవంత్ రెడ్డి

**పొదిల వెంకట్**

హైదరాబాద్ /సామాజిక తెలంగాణ ప్రతినిధి

ప్రజా సమస్యలు తెలిసి ప్రజల కోసం పనిచేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొదిల వెంకట్ అన్నారు. ఆయన శనివారం సామాజిక తెలంగాణ ప్రతినిధి తో మాట్లాడుతూ ప్రజల కష్టాలు బాధలు తెలిసిన మహానేత గా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతాడని ఆయన అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో స్వరాష్ట్రం కోసం తనకు తాను ఆత్మ బలిదానం చేసుకొని ఉద్యమానికి ఊపిరినిచ్చిన అమరుడు శ్రీకాంత్ చారి తల్లిని గుర్తించి ఆమెకు మహిళా కమిషన్ సభ్యురాలుగా సముచిత గౌరవం ఇచ్చిన నేతగా రేవంత్ రెడ్డి ఉన్నాడని ఆయన అన్నారు. అమరుడు శ్రీకాంతచారి పేరు చెప్పుకొని ఉద్యమంలో కోట్లు పోగేసుకున్న కేసీఆర్ అధికారం వచ్చిన తర్వాత శంకరమ్మ ని పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ధ్వజమెత్తాడు.

తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ అమరుల కుటుంబాలకు న్యాయం చేయడానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కంకణం కట్టుకున్నాడని వారందరికీ అతి త్వరలో న్యాయం చేస్తాడని వెంకట్ ఆశాభావం వ్యక్తం చేశారు.







## లొంగిపోయిన

# బండి భగీరథ్!

- పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో లొంగుబాటు
- ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు
- ముందస్తు సమాచారం ఇచ్చి సరెండర్

తెలంగాణతోపాటు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన బండి భగీరథ్ కేసు కీలక మలుపు తిరిగింది. మధ్యంతర బెయిల్ ఈ దశలో ఇవ్వలేమని హైకోర్టు చెప్పడంతో బండి భగీరథ్ శనివారం రాత్రి పోలీసుల ఎదుట లొంగిపోయారు. పేట్ బషీరాబాద్ పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చి వారి ఎదుట సరెండర్ అయ్యారు. బండి భగీరథ్ కేసులో రాత్రి నుంచి నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ పెద్దరికంతో వ్యవహరించి కుమారుడిని తీసుకొచ్చి అప్పగించాలని రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారు. తర్వాత కాసేపటికే హైకోర్టు కూడా ఆయనకు ముందస్తు బెయిల్ పై వచ్చే వారం తీర్పు ఇస్తామని పేర్కొంది.

-2 లో



# భారత్‌లో పెరిగిన నిరుద్యోగం


**ఏకంగా 6 నెలల గరిష్టానికి!**

- దేశంలో పెరిగిన నిరుద్యోగిత రేటు
- ఆరు నెలల గరిష్ట స్థాయికి చేరినట్లు తెలిపిన ప్రభుత్వ గణాంకాలు
- పట్టణ ప్రాంతాల్లో తగ్గిన రేటు

న్యూఢిల్లీ: సామాజిక తెలంగాణ న్యూస్ /మే 16

దేశంలో నిరుద్యోగిత రేటు పెరిగింది. 2026 ఏప్రిల్‌లో 5.2 శాతానికి చేరింది. ఇది ఆరు నెలల గరిష్ట స్థాయి అని ప్రభుత్వం పేర్కొంది. మార్చిలో ఇది 5.1 శాతంగా ఉండగా, తాజాగా స్వల్పంగా పెరిగినట్లు తెలిపింది. అయితే పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత మాత్రం 10 నెలల కనిష్టానికి తగ్గినట్లు చెప్పింది. ఈ మేరకు కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా పీరియాడిక్

-మిగతా 2 లో



## తెలంగాణలో జూన్‌లో

# సర్ ప్రారంభం

- జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే
- జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల
- జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల
- సీఈవో సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్ సామాజిక తెలంగాణ న్యూస్ /మే 16

దేశ వ్యాప్తంగా సర్ ప్రక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ ప్రక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్వో లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు బుక్ ఏ కాల్ విత్ బీఎల్వో సదుపాయం కల్పించినట్లు చెప్పారు.

## మోడీ నిర్ణయం, సామాన్యుల

# నడ్డి విరచడమే

**యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపు**



- ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుంది
- నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ఆందోళన వ్యక్తం
- మోడీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది
- ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదు
- రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలింది
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందన

2 లో

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.



## దేశంలో 80 సార్లు పేపర్ లీక్..

- విద్యామంత్రిని తొలగించాలి..
- నీట్ పేపర్ లీక్‌పై స్పందించిన రాహుల్ గాంధీ..

న్యూఢిల్లీ:

నీట్ పేపర్ లీక్ విషయంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పేపర్ లీక్‌లు దేశ విద్యా వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయని, లక్షలాది మంది యువత భవిష్యత్తును ప్రమాదంలో పడేశాయని ఆయన అన్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని ప్రధానిని డిమాండ్ చేశారు. 22 లక్షల మంది విద్యార్థుల కష్టం, కృషి వృధా అయ్యిందని రాహుల్ గాంధీ అన్నారు. పేపర్ లీక్ వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నప్పటికీ, విద్యాశాఖ మంత్రి మాత్రం ఈ వ్యవహారంతో తమకు సంబంధంలేదని చెబుతున్నారని మండిపడ్డారు. దేశంలో ఇప్పటి వరకు 80 సార్లు పేపర్ లీక్స్ జరిగాయని, సుమారు 2 కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని ఆయన అన్నారు. కేవలం ఇది పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదని, విద్యా వ్యవస్థలో ఒక విస్తృతమైన నెట్‌వర్క్ ఫలితమే అని రాహుల్ గాంధీ అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీతో సంబంధం ఉన్న వ్యక్తుల్ని విద్యావ్యవస్థలో నియమించడం విద్యా సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆరోపించారు.

-మిగతా 2 లో

## పేదల నేస్తం నవీన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం/సామాజిక తెలంగాణ న్యూస్ /మే 16



పేదల నేస్తం బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ వెన్నంటి ఉండి వారి సమస్యలు తీర్చడంలో ముందున్న నాయిని నవీన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం ఇబ్రహీంపట్నం సర్కిల్ లో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సంఘ సేవకులు నూతన గంటి పురుషోత్తం జంగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు పలుగురు ముఖ్యులు హాజరై కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎన్ఆర్ యువసేన నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి స్వీట్ హౌస్ మల్లేష్ నూతన గంటి రాజేష్ పంది రమేష్ పంది ఆనంద్ పంది యాదగిరి తిరుమల బిక్షపతి రెడ్డి మల్ల వంశీ నూతన గంటి రవితేజ రాజిరెడ్డి తదితరులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భారత్‌లో పెరిగిన నిరుద్యోగం

మొదటి తరువాయి

లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) నెలవారీ బులెటిన్‌లో పేర్కొంది.

**గ్రామీణ ప్రాంతాల్లోనే నిరుద్యోగిత పెరుగుదల**

దేశవ్యాప్తంగా నిరుద్యోగిత పెరగడానికి ప్రధాన కారణం గ్రామీణ భారతదేశమేనని నివేదిక తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు మార్చిలో 4.3 శాతం ఉండగా, ఏప్రిల్‌లో లి4.6 శాతానికిలి పెరిగింది. ఇక పట్టణ ప్రాంతాల్లో మాత్రం నిరుద్యోగిత 6.8 శాతం నుంచి లి6.6 శాతానికిలి తగ్గింది. ఇది ఏప్రిల్ తర్వాత నమోదైన అత్యల్ప స్థాయి అని గణాంకాలు తెలిపాయి. జనవరి-మార్చి త్రైమాసికంలో 6.6 శాతం నమోదైంది.

**పట్టణ మహిళలకు ఉపాధి అవకాశాలు - జాతీయ స్థాయిలో సవాళ్లు**

పట్టణ ప్రాంతాల్లో ఈ మెరుగుదల ముఖ్యంగా మహిళల్లో స్పష్టంగా కనిపించింది. పట్టణ మహిళల నిరుద్యోగిత రేటు మార్చిలో 9.0 శాతం ఉండగా, ఏప్రిల్‌లో లి8.5 శాతానికిలి తగ్గింది. ఇది ఏడాది కనిష్ట స్థాయిని సూచిస్తుంది. పట్టణ పురుషుల నిరుద్యోగిత కూడా 6.1 శాతం నుంచి 5.9 శాతానికి తగ్గింది. దేశవ్యాప్తంగా చూస్తే మహిళల ఉద్యోగ పరిస్థితి ఇంకా సవాల్‌తోనే ఉందని నివేదిక తెలిపింది. మహిళల మొత్తం నిరుద్యోగిత రేటు మార్చిలో 5.3 శాతం ఉండగా, ఏప్రిల్‌లో 5.4 శాతానికి పెరిగింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 5.0 శాతంగా నమోదైంది. ఇక పురుషుల నిరుద్యోగిత కూడా మార్చిలో 5.0 శాతం నుంచి ఏప్రిల్‌లో 5.1 శాతానికి పెరిగింది. అయితే 2025 ఏప్రిల్‌లో నమోదైన 5.2 శాతంతో పోలిస్తే స్వల్పంగా తక్కువగానే ఉంది.

# దేశంలో 80 సార్లు పేపర్ లీక్..

మొదటి తరువాయి

ఆర్ఎస్ఎస్ తో సంబంధం ఉన్న వ్యక్తుల్ని వైస్ ఛాన్సలర్లుగా నియమిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్-బీజేపీ విద్యావ్యవస్థను నాశనం చేసిందని, విద్యా వ్యవస్థ కేవలం డబ్బు సంపాదించే సాధనంగా మారిందని అన్నారు. పేపర్ లీక్‌లో ప్రమేయం ఉన్న వారిని అరెస్ట్ చేయాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. పదే పదే జరుగుతున్న పేపర్ లీక్స్ విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తోందని అన్నారు.

# సర్ పై అప్రమత్తత అవసరం

మొదటి తరువాయి

ఆది శ్రీనివాస్, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మండలాల వారీగా పార్టీ సమావేశాలు నిర్వహించి, క్షేత్రస్థాయిలో కార్యకలాపాలను వేగవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులకు సూచనలు చేసినట్లు సమాచారం. అలాగే సర్ (ఓటరు జాబితా సవరణ) కార్యక్రమంపై నియోజకవర్గ ఇంచార్జీలు, కోఆర్డినేటర్లు అప్రమత్తంగా ఉండాలని సమావేశంలో స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ నేతలు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. పార్టీలో ప్రారంభం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న నాయకులకు గుర్తింపు ఇవ్వాలని, నామినేటెడ్ పార్టీ పదవుల విషయంలో పార్టీ నిర్ణయించిన మూడు సంవత్సరాల ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోవాలని చర్చ జరిగింది. సమావేశం అనంతరం ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ తో కరీంనగర్ పార్లమెంట్ ముఖ్య నేతలు జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ ఓటరు జాబితా సవరణ అంశంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో బీఎల్ఏల నియామకాన్ని గ్రామస్థాయిలో పూర్తి చేయాలని, కొత్త మండల అధ్యక్షుల నియామకంతో పాటు మండల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని పీసీసీ ఆదేశించింది. బీఎల్ఏల వివరాలను డీసీసీల ద్వారా కలెక్టర్లకు చేరవేయాలని నేతలకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

# నా వ్యాఖ్యలను వక్రీకరించారు.. భారత యువతను చూసి గర్విస్తున్నా

**- సీజేఐ సూర్యకాంత్**



**న్యూఢిల్లీ**

కొందరిని తాను పరాన్నజీవులుగా లేదా బొద్దింకలుగా పోల్చిన వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పందించారు. ఒక కేసు విచారణ సందర్భంగా తాను మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. నకిలీ సర్టిఫికెట్‌లు, బోగస్ డిగ్రీలతో మీడియాలోకి, న్యాయవ్యవస్థలోకి, ఇతర వృత్తుల్లోకి ప్రవేశించేవారిని ఉద్దేశిస్తూ తాను ఈ వ్యాఖ్యలు చేశానని అన్నారు. అలాంటి వారే మీడియా, సోషల్ మీడియా తోపాటు ఇతర రంగాల్లోకి చొరబడ్డారని అన్నానని చెప్పారు. అలాంటి వారినే తాను పరాన్నజీవులుగా పేర్కొన్నట్లు తెలిపారు.కానీ మీడియాలో కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆవేదన సీజేఐ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారతీయ యువతపట్ల తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. శుక్రవారం ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడియాలోని ఒక వర్గం వక్రీకరించిన తీరును చదివి తాను ఆవేదన చెందానని చెప్పారు. మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారమని అన్నారు. మన దేశ యువతను చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. తనపట్ల భారత యువతకు గౌరవ మర్యాదలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. యువతను దేశాభివృద్ధికి మూలస్తంభాలుగానే చూస్తానని సూర్యకాంత్ తెలిపారు.

# థాయిలాండ్ లో ఘోర ప్రమాదం

**.8మంది మృతి**

**బ్యాంకాక్ ,సామాజిక తెలంగాణ న్యూస్ /మే 16**

థాయిలాండ్ లో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. రైలు ఢీకొనడం వలన చెలరేగిన మంటలు బస్సును, సమీపంలోని వాహనాలను చుట్టుముట్టాయి. ఈ ప్రమాదంలో రు 8మంది మరణించగా, మరో 25 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. రైలు ఢీకొనడంతో మంటలు చెలరేగాయని, అవి బస్సును, సమీపంలోని వాహనాలను చుట్టుముట్టాయని అన్నారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందిని, సహాయక బృందాలను ఘటనా స్థలానికి పంపినట్లు ప్రకటించారు. ప్రస్తుతం మంటలను అదుపులోకి తీసుకువచ్చారని, బాధితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రమాదానికి గల కారణంపై దర్యాప్తు కొనసాగుతోంది.

# లొంగిపోయిన బండి భగీరథ్!

**హైదరాబాద్ సామాజిక తెలంగాణ న్యూస్ /మే 16**

తెలంగాణతోపాటు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన బండి భగీరథ్ కేసు కీలక మలుపు తిరిగింది. మధ్యంతర బెయిల్ ఈ దశలో ఇవ్వలేమని హైకోర్టు చెప్పడంతో బండి భగీరథ్ శనివారం రాత్రి పోలీసుల ఎదుట లొంగిపోయారు. పేట్ బషీరాబాద్ పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చి వారి ఎదుట సరెండర్ అయ్యారు. బండి భగీరథ్ కేసులో రాత్రి నుంచి నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ పెద్దరికంతో వ్యవహరించి కుమారుడిని తీసుకొచ్చి అప్పగించాలని రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారు. తర్వాత కాసేపటికే హైకోర్టు కూడా ఆయనకు ముందస్తు బెయిల్ పై వచ్చే వారం తీర్పు ఇస్తామని పేర్కొంది. ఈ రెండింటిపై చర్చ జరుగుతున్న టైంలోనే బండి భగీరథ్ దేశం విడిచి వెళ్లిపోకుండా ఉండేందుకు పోలీసులు లుకౌట్



నోటీసుల జారీ చేశారు. మరోవైపు ఆయన కోసం పోలీసులు టీమ్లుగా ఏర్పడి హైదరాబాద్, ఢిల్లీ, కరీంనగర్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. స్నేహితులు, బంధువుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. చివరకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఇంటిలో కూడా పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇలా అన్ని వైపుల నుంచి లాక్ చేశారు. దీంతో ఆయన లొంగిపోవాల్సి వచ్చింది. ఆయన్ని అరెస్టు చేసిన తర్వాత పోలీసులు కేసుకు సంబంధించిన వివరాలు ప్రకటించే అవకాశం ఉంది. మే 8వ తేదీన కేసు నమోదు అయినప్పటి నుంచి ఈ కేసు అనేక రకాల మలుపు తిరుగుతూనే ఉంది. అప్పటి నుంచి బండి భగీరథ్ పరారీలో ఉన్నారు. పోలీసు విచారణకు రావడానికి సమయం కోరారు. ఇంతలో ముందస్తు బెయిల్ వస్తుందని ప్రయత్నించారు. ఆ ప్లాన్ వర్కౌట్ కాకపోవడంతో ఇప్పుడు లొంగిపోయారు. మొయినాబాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌లో భగీరథ్ తనపై లైంగిక దాడికి పాల్పడినట్టు 17 ఏళ్ల బాలిక ఫిర్యాదు మేరకు మే 8న కేసు నమోదయ్యింది. పోక్సో చట్టంలోని సెక్షన్ 11, 12లతో పాటు బీఎన్ఎస్ లోని 74, 75 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ విచారణ సాగుతున్న సమయంలోనే తనను బ్లాక్ మెయిల్ చేసి ఫిర్యాదురాలి కుటుంబం డిమాండ్ చేసిందని బండి భగీరథ్ కరీంనగర్‌లో ఫిర్యాదు చేశారు.

# మోడీ నిర్ణయం, సామాన్యుల నడ్డి విరచడమే

**హైదరాబాద్ సామాజిక తెలంగాణ న్యూస్ /మే 16**

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు. నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న



హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్టకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోడీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోడీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోడీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతకం అవుతుందని, కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఇరాన్‌పై మరోసారి దాడులకు

# సిద్ధమవుతున్న అమెరికా..

**ఈసారి 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ 2.0'**

**న్యూఢిల్లీ సామాజిక తెలంగాణ న్యూస్ /మే 16**

ఇరాన్‌పై అమెరికా మరోసారి దాడులకు సిద్ధమవుతోందా..? తాజా పరిణామాలు చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ, శాంతి చర్చలు కొలిక్కి రావడం లేదు. చర్చల్లో చాలా రోజులుగా ప్రతిష్టంభన కొనసాగుతోంది. చర్చలు ఎటూ తేలడం లేదు. ఇరాన్, అమెరికా.. ఎవరికి వారు మొండి పట్టుదలతో ఉన్నారు. దీంతో సమస్య పరిష్కారానికి సైనిక చర్య ఒక్కటే సరైన దారి అని అమెరికా భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.అంటే, మరోసారి ఇరాన్‌పై దాడులు చేసేందుకు అమెరికా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈసారి దాడులకు 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ 2.0' అనే పేరు పెట్టినట్లు తెలుస్తోంది. అందులోనూ అమెరికా అధ్యక్షుడు



ట్రంప్.. తాజాగా చైనాలో పర్యటించడం ఈ ప్రచారానికి మరింత బలం చేకూరుస్తోంది. ఇరాన్ అణ్వాయుధ దేశం కావడాన్ని అమెరికాతోపాటు చైనా కూడా వ్యతిరేకించినట్లు అమెరికా తెలిపింది. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదని ఇరు దేశాలు భావిస్తున్నాయి. దీంతో తాజా చర్చల్లో ఇరాన్‌పై దాడులు, అణ్వాయుధ తయారీ, హార్ముజ్ జలసంధి వంటి అంశాలు కూడా చర్చకు వచ్చాయి. ఇరాన్‌పై దాడులకు చైనా మద్దతును అమెరికా కోరినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, మళ్లీ దాడులకు దిగే అంశంపై అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రెండు దేశాల మధ్య గత ఏప్రిల్ 7 నుంచి కాల్పుల విరమణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. నెల రోజులు గడిచినప్పటికీ శాశ్వత శాంతి ఒప్పందం మాత్రం కుదరడం లేదు. ఇరాన్ శాంతి ప్రతిపాదనల్ని అమెరికా అంగీకరించడం లేదు. అణ్వాయుధ తయారీ అంశంలో అంగీకారం కుదరడం లేదు. అలాగే, అమెరికా ప్రతిపాదనల్ని ఇరాన్ వ్యతిరేకిస్తోంది. ప్రస్తుత పరిస్తితుల్లో ఇరాన్‌పై దాడులకు అమెరికా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మరోవైపు ఇజ్రాయెల్ కూడా ఇందుకు సిద్ధంగా ఉన్నట్లు అమెరికా ప్రతినిధులు తెలిపారు. త్వరలో ఇరాన్--అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదరకపోతే మళ్లీ దాడులు ప్రారంభమయ్యే అవకాశం మాత్రం ఉంది. ఇదే సమయంలో అవసరమైతే తిరిగి యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ కూడా ప్రకటించింది. మరోవైపు ఇరాన్‌పై యుద్ధం అంశం ట్రంప్‌కు రాజకీయంగా ఎలాంటి ఇబ్బందుల్ని తెస్తుందో చూడాలి. ఈ ఏడాది నవంబర్‌లో అమెరికాలో మిడ్ టర్మ్ ఎన్నికలు జరుగుతాయి.

# మాల్దీవుల్లో విషాదం..

**స్కూబా డైవింగ్‌కు వెళ్లి ఐదుగురు మృతి.. కొనసాగుతున్న గాలింపు**

**న్యూఢిల్లీ సామాజిక తెలంగాణ న్యూస్ /మే 16**

పర్యాటక కేంద్రమైన మాల్దీవుల్లో విషాదం జరిగింది. అక్కడి దీవుల్లోని ఒక సముద్ర గర్భంలోని గుహలోకి స్కూబా డైవింగ్ చేస్తూ వెళ్లిన ఐదుగురు అన్వేషకులు ప్రాణాలు కోల్పోయారు. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద స్కూబా డైవింగ్ ప్రమాదమని అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. స్థానిక మీడియా, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటలీకి చెందిన మోనికా మాంటెఫాల్కన్, జార్జియా సోమాకల్, ఫెడెరికో గ్వాల్టెరి, మ్యురియెల్ ఒడెనినో, జియాన్లుకా బెనెడెట్టి అనే ఐదుగురు స్కూబా డైవర్లు వావు అటోల్ అనే సముద్ర గర్భంలోని గుహలోకి గురువారం నాడు అన్వేషణకు వెళ్లారు.ఇది దాదాపు 50 మీటర్ల లోతు కలిగి ఉంటుంది. నీళ్లలో అన్వేషణకు వెళ్లిన వారు ఎంతసేపటికీ పైకి రాలేదు. దీనిపై సమాచారం అందుకున్న అధికారులు, రక్షక దళాలు సహాయక చర్యలు ప్రారంభించాయి. ఐదుగురి కోసం అన్వేషణ సాగిస్తున్నాయి. వీరిలో బెనెడెట్టి అనే ఒక స్కూబా డైవర్



మృతదేహం మాత్రమే దొరికింది. నీళ్లలో గుహ ముఖద్వారం వద్ద అతడి మృతదేహం లభ్యమైంది. మిగతా నలుగురి కోసం ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. శుక్రవారం నుంచి ఈ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఎనిమిది మంది డైవర్లు ఇందులో పాల్గొంటున్నట్లు మాల్దీవ్స్ అధికారులు తెలిపారు. ఇటలీకి చెందిన మరో ఇద్దరు డైవర్లు కూడా సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు.ఈ విషయంలో ఇటలీ ప్రభుత్వం కూడా సహకారం అందిస్తోందన్నారు. కాగా, ఈ ఐదుగురు స్కూబా డైవర్ల మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, లోపలి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడమే కారణాలుగా అనుమానిస్తున్నారు.

# విద్యతో పాటు విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

**-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





మంచిర్యాల మే 16: (సామాజిక తెలంగాణ): విద్యతోపాటు విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విద్యా వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కళలు, హస్త కళలు, సాంస్కృతిక దినోత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో విద్యా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . కోలాటం ,తోలుబొమ్మలాట, బొమ్మల ప్రదర్శన ,పేరిణి శివతాండవం,ఒగ్గు కథ, లంబాడి/ఆదివాసి నృత్యం ,చిత్రలేఖనం, హస్తకళలు వంటి అంశాలలో విద్యార్థులు ఆసక్తి కలిగి ఉండాలని, కళలతో పాటు క్రీడా రంగంలో రాణించాలని తెలిపారు. వివిధ రంగాలలో నైపుణ్యత సాధించడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవడతాయని,టీం వర్క్ పై అవగాహన కలుగుతుందని తెలిపారు. ఏ రంగంలో అయినా గెలుపు,ఓటములు ముఖ్యం కాదని ప్రయత్నించడం మొదటి విజయమని తెలిపారు. వేసవిలో విద్యార్థుల కొరకు ప్రత్యేక వేసవి శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని,వివిధ అంశాలలో విద్యార్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 963సర్వే,నెంబర్లో జరిగిన అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపించాలి

**-అర్ధ రాత్రి వెలిసిన అక్రమ నిర్మాణాలపై అడ్డుకట్ట వేయాలి ఎటువంటి పర్మిషన్ లు లేకుండ**

**-పదుల సంఖ్య లో అక్రమ ఇండ్ల నిర్మాణం లో భువనగిరి మున్సిపాలిటీ మౌనవ్రతం వీడాలి**

**-కౌన్సిలర్ సూదగాని సరిత రాజు**



భువనగిరి,మే 16 సామాజిక తెలంగాణ భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులో 963 సర్వే నెంబరు భూమిలో,అక్రమ ణలపైన,వెంటనే చర్యలు తీసుకోవాలని చైర్మన్, కమిషనర్ లకు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ సూదగాని సరిత రాజు ఈ సందర్బంగా వారు ,మాట్లాడుతు ,భువనగిరి పట్టణంలోని 28 వార్డులో పాత భారత్ టాకీస్ ఎదురుగా,గల 963 సర్వే నెంబరు,భూమిలో అక్రమ కట్టడాలు,భూ ఆక్రమణలపై వెంటనే చర్యలు తీసుకో వాలని,అన్నారు.చట్ట విరుద్ధంగా,కట్టిన ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయిం చొద్దని,చైర్మన్,మరియు కమిషనర్లను కోరారు.అదే విధంగా,ఈ భూమిని చట్ట విరుద్ధంగా,ప్లాట్లు గా విభజించి అమ్మారని,రాత్రికి రాత్రే అక్రమంగా ఇళ్ళు నిర్మించారని,కబ్జాదారులపై చర్యలు తీసుకునేదాకా వదిలిపెట్టేదిలేదని కౌన్సిలర్ తెలిపారు.ఫిర్యాదు చేసిన వారిలో యువ టీం కన్వీనర్ సూదగాని రాజుయువజన కాంగ్రెస్ నాయకులు పోత్నక్ సన్నీ తదితరులు ఉన్నారు

# దేశం కోసం ధర్మం కోసం మోడీ ఇచ్చిన బంపర్ ఆఫరే.ఈ పెట్రోలియం ధరలు

**-పెట్రోలియం ధరల పెంపును నిరసిస్తూ కళ్ళకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిలబడి సిపిఐ నిరసన**




సామాజిక తెలంగాణ నేరేడుచర్ల సూర్యాపేట జిల్లా మే 16 దేశంలో సరిపడా పెట్రోల్ నిల్వలు ఉన్నాయని పెట్రోల్ ఉత్పత్తుల ధరలు పెరిగే సమస్య లేదని చిలక పలుకులు పనికిన మోడీ షా ద్వయం ఇప్పుడు ఎందుకు పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచారో జాతికి సమాధానం చెప్పాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు శనివారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు వినూత్నంగా నిరసన తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ. పెట్రోలియం ఉత్పత్తుల ధరల వల్ల రవాణా చార్జీ లు పెరిగి నిత్య జీవితావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులపై ఆ భారం పడి విలవిలలాడతారని ప్రజలు పడుతున్న బాధలను చూస్తూ బిజెపి శ్రేణులు పైశాచిక ఆనందం పొందుతారని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చింది మొదలు ఈనాటి వరకు రైతులను,వ్యవసాయ కార్మికులను,పారిశ్రామిక కార్మికులను వధ పడుతున్నారని, వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేసేందుకు మూడు నల్ల చట్టాలు తెచ్చి ప్రజాగ్రహానికి గురై లేంపలు వేసుకుని భారత జాతికి క్షమాపణ చెప్పి నల్ల చట్టాలు రద్దు చేశారని మరోపక్క 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తయారు చేసి కార్మికులను అరి గోస పెడుతున్నారని ఇంకోపక్క మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ ఆ పథకాన్ని నీరుగార్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని ఇలా అన్ని రంగాల ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్న బిజెపి అంత చూసేందుకు యావత్ దేశ ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి మండల ఏఐటీయూసీ అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఆర్ గురునాథశీ పాల్గొన్నారు

# పంట రసాయనాల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు



సామాజిక తెలంగాణ దోమ మండలం మే16 దోమ మండల పరిధిలోని శివారెడ్డి పల్లి గ్రామం రైతు వేదిక ప్రాంగణంలో పరిగి శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో రైతులకు పంటలపై రసాయనాల వాడుకపై అవగాహన కల్పిస్తూ రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొని వివిధ సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాంత కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, రాఘువేందర్ రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్:ఎడ్ల వెంకట్ రెడ్డి



భువనగిరి,రూరల్ మే 16 సామాజిక తెలంగాణ భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి,హామీ పనులను మన గ్రామ,సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి పరిశీలించి ఉపాధి హామీ కార్మికులతో మాట్లా డారు. గతంలో,మన గ్రామం ముంపు గ్రామం కాబట్టి ఉపాధిపనులు చేయడం కుదరదని అధికారులు ఉపాధి కార్మి కులకు తెలపగా,ఉపాధి కార్మికులు ఈ విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకువె ళ్లడంతో,వెంటనే స్పందించి పై అధికారులతో మాట్లాడి మన గ్రామ ఉపాధి కూలీలకు పనిని కల్పించారు.సమస్యపై వెంటనే స్పందించి ఉపాధి కార్మికులకు పని దినాలు కల్పించిన సందర్భంగా వారు సర్పంచ్ కి చిరుసన్మానం చేసి అభినందించారు.అలాగే ఇటువంటి గ్రామ సర్పంచ్ మన తిమ్మాపురం కి ఉండడం చాలా గర్వకారణమని ఎల్లప్పుడు నిరుపేదలకు అండగా ఉంటూ మా సమస్య లను తీరుస్తున్న ఎడ్ల వెంకట్ రెడ్డి పది కాలాల పాటు చల్లగా ఉండాలని మనసారా దీవించారు.ఈ కార్య క్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నకిరేకంటి సుధాకర్,గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ యాదాద్రి జిల్లా యూత్ ఐకాన్ అబ్దుల్ సమి తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు రక్షణ చట్టం చేయాలి





**-25 లక్షల ప్రమాద బీమా, 9 వేల పెన్షన్ ఇవ్వాలి - సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గోమాస ప్రకాష్.**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 16, (సామాజిక తెలంగాణ): భద్రత లేకుండా పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సమగ్ర రక్షణ చట్టం తీసుకురావాలని, 25 లక్షల ప్రమాద బీమా, నెలకు 9 వేల పెన్షన్ కల్పించాలని హమాలీ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గోమాస ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని టేకుమట్ల, ఇందారం, శెట్టిపల్లి, నర్సింగాపూర్, బెజ్జాల, కుందారం తదితర గ్రామాల్లోని ఐకేపీ సెంటర్లు, వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. హమాలీ కార్మికులను, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోమాస ప్రకాష్ మాట్లాడుతూ, ఎటువంటి భద్రత లేని హమాలీ కార్మికులకు సమగ్రమైన చట్టం చేయాలని, ప్రమాద బీమా 25 లక్షల రూపాయలు చెల్లించాలని, పెన్షన్ నెలకు 9000 రూపాయలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడ్డ రైతులను మిల్లర్లు, అధికారులు కలిసి నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. తరుగు పేరుతో 100 కిలోలకు 8 నుండి 10 కిలోల ధాన్యాన్ని కోత విధిస్తున్నారని, ప్రశ్నిస్తే ట్రెంకు లారీలు రావడం లేదని, వర్షాలు వస్తే తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం, కలెక్టర్ స్పందించి హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వరి, మొక్కజొన్న ధాన్యాన్ని కోతలు లేకుండా తూకం వేసి వెంటనే తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. “పోరాడుదాం - సాధించుకుందాం” అని హమాలీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తులసి కనకయ్య, తిరుపతి, మహేష్, రాములు, బానుచందర్, మల్లయ్య, కిరణ్, రమేష్, స్వామి, నారాయణ, మహేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాసుకుంట గ్రామ గ్రామ శివారులో జరిగిన ఆక్సిడెంట్లో మహిళ మృతి

**భువనగిరి,రూరల్ మే 16 సామాజిక తెలంగాణ**

తేదీ,16.05.2026 రోజున మోటకొండూర్ మండలం ఆరేగూడెం,గ్రామానికి కి చెందిన బరిగెల భాను ప్రసాద్ ఫిర్యాదు మేరకు, తేదీ 16.05.2026 న తన తండ్రి బరిగెల,నర్సింహులు తండ్రి బిక్షపతి, వయస్సు: 51 సం. లు మరియు తన తల్లి బరిగెల,నవనీత భర్త నర్సింహులు, వయస్సు:46 సం.లు భువనగిరి పట్టణం లో తమ,స్వంత పని నిమిత్తం వారి యొక్క బైక్ బేయరింగ్ నెంబర్ టీ ఎస్,05జుదీ2922 మీద,వెళ్తుండగా,మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో భువనగిరి మండలం మాసు కుంట,గ్రామ పరిధి లోని క్రాకర్స్,షాప్ వద్దకు రాగా,అదే సమయంలో రాయిగిరి నుంచి



భువనగిరి పట్టణం వైపు వెళ్తున్న టిప్పర్ బేయరింగ్ నెంబర్ టీజీ 08డబ్ల్యూ,1467 డ్రైవరు,తన టిప్పర్ ను అతి వేగంగా,అజాగ్రత్తగా వచ్చి తన తల్లితండ్రులు ప్రయా ణిస్తున్న బైక్ ను వెనుక నుంచి డీకొట్టగా,బైక్ మీద ఉన్న ఇద్దరు,కింద పడిపోగా, వెనుక కూర్చున్న తన తల్లి తలకు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మరణిం చిందని,తన తండ్రికి చేతులకు,కుడి భుజానికి, కుడి పక్కటేముకులకు మరియు,శరీర ఇతర భాగాలకు గాయాలు అయినాయని,టిప్పర్ డ్రైవరు పేరు తెలుసుకోగా తుమ్మల రామచందర్ తండ్రి నర్సయ్య, నివాసం,వడపర్తి అని, తెలిసినదని ఫిర్యాదు ఇవ్వగా,పై ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ హెచ్ ఓ అనిల్ కుమార్,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నా మని తెలిపినారు.

# ఇంటర్‌లో సత్తా చాటిన కుందారం విద్యార్థిని

**-988 మార్కులతో రాష్ట్రంలో మెరిసిన చందనగౌరి**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 16, (సామాజిక తెలంగాణ):**
పట్టుదలతో చదివితే విజయం తథ్యమని నిరూపించింది జైపూర్ మండలం కుందారం గ్రామానికి చెందిన ఉష్కమల్ల చందనగౌరి. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అనూహ్య ప్రతిభ కనబరిచిన ఆమెను స్థానిక 'ఛత్రపతి శివాజీ సేవాసమితి' ప్రతినిధులు శనివారం అభినందనలతో ముంచెత్తారు.ఎంపీసీ గ్రూప్‌లో 1000 మార్కులకు గాను ఏకంగా 988 మార్కులు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు చందనగౌరి. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల (కేజీబీవీ) విభాగంలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయిలో ఆరో ర్యాంక్ సాధించి కుందారం ఖ్యాతిని ఇనుమడింపజేశారు. సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో చందనగౌరికి శాలువా కప్పి, ఛత్రపతి శివాజీ జ్ఞాపికతో పాటు రూ. 3,000 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఆమె ఉన్నత విద్యలో రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సేవాసమితి సభ్యులు దీవించారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి సతీష్, సునీల్, పల్లికొండ వెంకటేష్, దండవేణి రాజశేఖర్, ఉష్కమల్ల శేఖర్, కోట సాయికుమార్ తదితరులు పాల్గొని విద్యార్థినిని అభినందించారు.

# జిల్లా లో టియుడబ్ల్యూజే-ఐజేయు సభ్యత్వ నమోదుకు జర్నలిస్టుల నుంచి విశేష స్పందన

**-అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ అందే విధంగా చర్యలు**
**-సంఘం బలోపేతమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహణ**
**-టి యు డబ్ల్యూ జే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ**
**-సభ్యులు చలసాని శ్రీనివాసరావు మోతె**



**సామజిక తెలంగాణ న్యూస్ మే 16(ప్రతినిది )ఆర్కే నాయక్**
జర్నలిస్టుల భద్రత, గుర్తింపు, వృత్తిపరమైన రక్షణ కోసం టియుడబ్ల్యూజే-ఐజేయు సంఘం జర్నలిస్టుల పక్షాన బలంగా నిలబడే ఏకైక సంఘం అని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ - ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (టియుడబ్ల్యూజే-ఐజేయు) ఆధ్వర్యంలో శనివారం మోతే, ఆత్మకూర్ (ఎస్)మండల కేంద్రంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సూర్యాపేట జిల్లాలో సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వచ్చిందని వివరించారు. గ్రామీణ, మండల స్థాయిలో పనిచేసే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మండల స్థాయి నుంచే సంఘాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాం" అని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా మరిన్ని మండల, జిల్లా కమిటీలను బలోపేతం చేసి, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సన్నద్ధమవుతున్నామని చలసాని శ్రీనివాసరావు వెల్లడించారు. జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేసే ఏకైక సంఘం టి యు డబ్ల్యూ జే ఐజేయు అని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ త్వరలో జిల్లా మంత్రులు అధికారులను కలవనున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో మెజారిటీ అక్రిడిటేషన్ సభ్యులుగా టి యు డబ్ల్యూ జే ఐజేయు యూనియన్ వారే ఉన్నారని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ అందే విధంగా కృషి చేస్తామని చెప్పారు. అక్రిడిటేషన్ విషయంలో కొన్ని యూనియన్లు జర్నలిస్టులను గందరగోళ పరిచే విధంగా ప్రవర్తించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే-ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, జిల్లా నాయకులు, రెబ్బ విజయ్ కుమార్, గుడిపూరి రామకృష్ణ, పులుసు నాగరాజు, షేక్ రషీద్ ఖాన్, షేక్ జహీర్ తో పాటు మండలంలోని పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. కొత్తగా సభ్యత్వం పొందిన జర్నలిస్టులకు సంఘం తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని జిల్లా నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ జర్నలిస్టు ఉపేందర్, ధరావత్ రామకృష్ణ, పల్లె లక్ష్మణ్, కందిబండ గోపి, గుణగంటి నాగరాజు, గుండా సురేష్, ఎల్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు. తదుపరి ఆత్మకూరు ఎస్ మండల కేంద్రంలో నిర్వహించిన సభ్యత్వం నమోదు కార్యక్రమంలో మండల విలేకరులు జలగం మల్లయ్య, మేడి కృష్ణ, దేవరకొండ సుధాకర్ తదితరులకు సభ్యత్వం అందజేశారు

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి**
మెట్‌పల్లి:పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ డబ్బా గ్రామానికి చెందిన బొజ్జ మనోజ్,కూరకుల శ్రీనివాస్ మరియు తోట హిమజలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిని చేశారు.ఈ కార్యక్రమంలో డబ్బా గ్రామ మాజీ సర్పంచ్ కంఠం రమేష్,బీఆర్ఎస్ యూత్ నాయకులు మహిపాల్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిల్లిగుండ్ల గ్రామ సర్పంచి స్వాతి కాంత్ రెడ్డి, ఉప సర్పంచులు.



**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మే 17,( సామాజిక తెలంగాణ ).**
చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలు చేవెళ్ల లోని పి జి ఆర్ గార్డెన్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్పల్లి మండలం పిల్లిగుండ్ల గ్రామ సర్పంచి స్వాతి కాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో చేవెళ్ల నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా సర్పంచి, ఉప సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి**
ఇబ్రహీంపట్నం: మండలం పరిధిలోని ములారంపూర్, ఎర్దండి మరియు కేశాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కొనుగోలు కేంద్రాలను ఎంపీడీఓ సి.హెచ్. గణేష్ శనివారం సందర్శించి, క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణ తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు గణాంకాలను వెల్లడిస్తూ.. ఇప్పటివరకు 115 మంది రైతులకు చెందిన 7,150 క్వింటాళ్ల ధాన్యం అందులో 4,320 క్వింటాళ్లు కొనుగోలుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే 30 మంది రైతులకు సంబంధించిన 2,475 క్వింటాళ్ల ధాన్యాన్ని లారీలు, ట్రాక్టర్ల ద్వారా రైస్ మిల్లులకు విజయవంతంగా తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి జాప్యం కలగకుండా, మిగిలిన ధాన్యం తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, మనోజ్, రాణి మరియు ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాల్లో ఆకట్టుకున్న 'వివేక విద్యా భారతి' విద్యార్థులు



**ఆమనగల్లు, మే 16 సామాజిక తెలంగాణ**
ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11 నుంచి 17 వరకు రంగారెడ్డి జిల్లాలో విద్య వారోత్సవాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం జిల్లెలగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖనం, హస్తకళలు, నృత్యం, సంగీతం, సాంస్కృతిక పోటీల్లో ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని వివేక విద్యా భారతి పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డీఈవో సుశీంద్రరావు హాజరై విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు, కళలు, చేతి వృత్తుల పట్ల అభిరుచి పెంపొందించుకోవాలని డీఈవో సుశీంద్రరావు సూచించారు. కార్యక్రమంలో అమనగల్లు, మాడుగుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల ఎంఈఓ లు పాండు, సర్దార్ నాయక్, జంప్ల నాయక్, నిర్మల మరియు వివేక విద్యా భారతి పాఠశాల కరెస్పాండెంట్ గోలీ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ మహమూద్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 20న దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్

**-బంద్ పిలుపు పోస్టర్ విడుదల చేసిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పెద్దపల్లి**



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

అఖిల భారత కెమిస్టులు, డ్రగ్గిస్టుల సంఘం - AIOCD పిలుపులో భాగంగా శనివారం పోస్టర్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా 12.40 లక్షల మెడికల్ షాపులు, ఫార్మసీలు, కెమిస్ట్ దుకాణాలు మూతపడనున్నాయి. ప్రధాన డిమాండ్ లుఆన్‌లైన్ మందుల అమ్మకాలు: నియంత్రణ లేకుండా ఆన్‌లైన్‌లో మందులు అమ్ముతున్నారు. డాక్టర్ చీటీ లేకుండా కూడా ఇస్తున్నారు.. భారీ డిస్కౌంట్లు: కార్పొరేట్ కంపెనీలు, ఆన్‌లైన్ యాప్‌లు 30-70% డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చిన్న మెడికల్ షాపులు నష్టపోతున్నాయి కల్తీ ఔషధాలు: నకిలీ, నాసిరకం మందులను నియంత్రించాలని డిమాండ్.డాక్టర్ చీటీ దుర్వినియోగం: ఆన్‌లైన్‌లో ఒకే చీటీని పదేపదే వాడేస్తున్నారని ఆరోపణ.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి కె రాజేందర్, కోశాధికారి పోలు సతీష్ హాజరై మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరిగే మెడికల్ షాప్ లో బందులో భాగంగా బుధవారం జరిగే బందులో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని 650 మెడికల్ షాప్ లు బంద్ చేసి నిరసన తెలుపాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో పట్టణ కోశాధికారి పిట్టల శ్రీనివాస్ సీనియర్ సభ్యులు ఎన్ కరుణాకర్ రెడ్డి, విష్ణుమూర్తి, కోటగిరి వాసు కోటగిరి వాసు, సంతోష్, అశోక్, మార్గాచారి, రాజేందర్, సత్యనారాయణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బండి భగీరథ్ నీ వెంటనే అరెస్ట్ చేయాలి

**-ఎల్ హెచ్పిఎస్ కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్**



సామాజిక తెలంగాణ దోమ మండలం మే16

కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కీ మైనర్ బాలికలో భరత మాత కనిపించడం లేదా పెద్దపెద్ద హోదాలో కోటీశ్వరుల మహిళలలో మాత్రమే భరత మాత కనిపిస్తదా? బీజేపీ వాళ్లకు ఎందుకు ఏఒక్కరు కూడా స్పందిస్తలేరు బీజేపీ నాయకులు, దేశ ప్రధానమంత్రి మోదీ వెంటనే బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని నిరుపేదలు తప్పు చేస్తే నిర్భయ, ఫోక్సో, దిశా చట్టాల ద్వారా వెంటనే అరెస్టులు, జైలు లేదా ఎన్కౌంటర్లు. పెద్దోళ్ళు తప్పు చేస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని కాపాడడానికి షీట్ లు ఏర్పాటు చేసి ఆకేసులను నీరు కారుస్తారు. చట్టాలు అందరికీ సమానమే అని నిరూపిస్తే కేంద్ర బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరత్ ను కూడా అదే శిక్ష విధించాలని అన్నారు. లేని యెడల రాష్ట్రంలో అన్ని సామాజిక ప్రజా సంఘాలను, కలుపుకొని రాష్ట్ర డీజీపీ ఆఫీస్ మరియు బీజేపీ ఆఫీస్ ను ముట్టడిస్తామనీ మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామనీ తెలిపారు.

# 26న ఎల్ హెచ్ పి ఎస్ మహా ధర్నా విజయవంతం చేయాలి

**- రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్**



సామాజిక తెలంగాణ - శంషాబాద్

ఈనెల 26వ తేదీన లంబాడి హక్కుల పోరాట సమితి( ఎల్ హెచ్ పి ఎస్ ) ఆధ్వర్యంలో లంబాడి జాతి హక్కుల కోసం చేపట్టబోయే మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మహాధర్నా విజయవంతం చేయడం కోసం శంషాబాద్ లో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కడావత్ ఊమ్లా నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యక్రమం లో భాగంగా మహాధర్న గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో గిరిజనులకు 12 హామీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద సమస్యలు పరిష్కారం, హామీల అమలు కోసం మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో లంబాడీలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన నేటి వరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఊమ్లా నాయక్ అన్నారు. తక్షణమే లంబాడి గిరిజనులకు ఇచ్చిన 12 హామీల తో పాటు లంబాడీలకు గిరిజన మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలను అమని అమలు చేయక పోతే రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీకి లంబాడీలు తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్, మండల నాయకులు రాజు నాయక్, వినోద్ నాయక్, రాజేష్ నాయక్, తిరుపతి నాయక్, రమేష్ నాయక్, బద్రు నాయక్, చిట్టూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో

మాట్లాడుతున్న రాంబాల్ నాయక్

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ

**-గోదావరిఖని చౌరస్తా వద్ద సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో శనివారం ఆటో ట్రాలీ ని తాళ్ళతో లాగి కేంద్ర ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేసిన సిపిఐ శ్రేణులు**



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్, సిపిఐ నగర కార్పొరేటర్ మార్కపూరి సూర్య లు మాట్లాడుతూ ఇటీవల హైదరాబాదులో జరిగిన బిజేపి సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పొదుపు మంత్రం జపించిన కొన్ని రోజులకే పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారని వారు విమర్శించారు. ధరల పెరుగుదల తో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల మీద ఆర్థిక భారం పడుతుందని వారు పేర్కొన్నారు. ఈ మధ్యనే జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు చమురు, గ్యాస్ నిల్వలు దేశంలో అధికంగా ఉన్నాయని, అమెరికా ఇరాన్ యుద్ధం వల్ల మన దేశానికి ఎలాంటి నష్టం లేదని చెప్పి ఇపుడు కేంద్ర ప్రభుత్వం ధరలు ఎందుకు పెంచిందని వారు ప్రశ్నించారు. వెంటనే ధరలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్, నాయకులు గొడిశల నరేశ్, కరీం, చంద్ర శేఖర్, సుధీర్, జగన్, ఆసాల నవీన్, కొమ్ము రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాత రేటు తో కొన్న పెట్రోల్‌ను నిల్వల ఉంచి - పెరిగిన కొత్త ధరలకు అమ్ముతూ ప్రజల సొమ్మును దోపిడీ చేస్తున్న పెట్రోల్ బంకుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

"మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 15 మే 2026 న దేశవ్యాప్తంగా పెట్రోల్ ధరలను పెంచిన విషయం తెలిసిందే , ఐతే పెట్రోల్ బంకుల యాజమాన్యాలు లీటరుకు రూ. 3 చొప్పున ప్రజల నుండి వేల కోట్ల రూపాయలను అక్రమంగా దోపిడీ చేస్తున్నాయని ధర్మ సమాజ్ పార్టీ (DSP) పెద్దపల్లి జిల్లా మాజీ కన్వీనర్ మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ పెద్దపల్లి జిల్లా నాయకులు కనకం గణేష్ మహారాజ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న ఈ భారీ దోపిడీ వెనుక ఉన్న కుట్రలను ప్రజల ముందుకు తెచ్చారు.ఈ సందర్భంగా కనకం గణేష్ మహారాజ్ మాట్లాడుతూ: హిందుస్తాన్ పెట్రోలియం (HP), ఇండియన్ ఆయిల్ (IOCL), భారత్ పెట్రోలియం (BPCL) వంటి ఇంధన సంస్థలు ధరలు పెంచినప్పుడు, పాత నిల్వలతో కొత్త ధరల దోపిడీ చేస్తున్న బంకుల యాజమాన్యాలు తాము గతంలోనే (తక్కువ ధరకు) కొనుగోలు చేసి నిల్వ ఉంచుకున్న పాత స్టాక్‌ను కూడా పెరిగిన కొత్త ధరలకే అమ్ముతున్నారు. వాస్తవానికి ఆ పాత నిల్వలు ముగిసేవరకు పాత ధరలకే అమ్మాల్సి ఉండగా, నిన్నటి రేటుతో కొన్న ఇంధనాన్ని ఈరోజు పెరిగిన రేటుకు అమ్ముతూ ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నారు, ప్రతి పెట్రోల్ బంకులో రోజుకు కనీసం 10 వేల నుండి 15 వేల లీటర్ల వరకు విక్రయాలు జరుగుతుంటాయి లీటరుకు రూ. 3 చొప్పున అదనంగా వసూలు చేయడం ద్వారా ఒక్కొక్క బంక్ యజమాని రోజుకు రూ. 30,000 నుండి రూ. 45,000వరకు వినియోగదారుల నుండి అక్రమంగా దోచుకుంటున్నారు. ఇది ఒక మన జిల్లా లేదా మండలానికి పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా సాగుతున్న పెద్ద కుట్ర అని... కావున మన పెద్దపల్లి జిల్లాలో ఈ భారీ దోపిడీని వెంటనే అరికట్టాలని సంబంధిత పెద్దపల్లి జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ పెద్దపల్లి జిల్లా పౌరసరఫరాల అధికారి , జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ / కంట్రోలర్ , పెద్దపల్లి జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ పెట్రోలియం కంపెనీల రీజినల్ సేల్స్ మేనేజర్ / ఎగ్జిక్యూటివ్ అధికారులు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పెట్రోల్ బంకుల్లో తక్షణమే ఆకస్మిక తనిఖీలు (Surprise Raids) చేపట్టాలని, నిల్వ రిజిస్టర్లను పరిశీలించి పాత నిల్వలను కొత్త ధరలకు విక్రయిస్తూ పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న ఈ భారీ దోపిడీ చేస్తున్న పెట్రల్ బంక్ యాజమాన్యాల పైన ఆవశ్యక వస్తువుల చట్టం, 1955 (The Essential Commodities Act, 1955) , లీగల్ మెట్రాలజీ చట్టం, 2009 (The Legal Metrology Act, 2009): వినియోగదారుల రక్షణ చట్టం, 2019 (జశీఅంబఎవతీ Protection Act, 2019), చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ చర్యలు లేనిపక్షంలో సామాన్య ప్రజలను, వినియోగదారులను ఏకం చేసి సమంత అధికారుల కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ధర్మ సమాజ్ పార్టీ (DSP) పెద్దపల్లి జిల్లా మాజీ కన్వీనర్, &, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ పెద్దపల్లి జిల్లా నాయకులు కనకం గణేష్ మహారాజ్ హెచ్చరించారు.




# ఒక్క విద్యార్థి.8 మంది పరీక్షా సిబ్బంది



సామాజిక తెలంగాణ/నాంపల్లి:-

నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో శనివారం మధ్యాహ్నం వింత సంఘటన చోటు చేసుకుంది. ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలలో భాగంగా శనివారం మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం జంతుశాస్త్రం పరీక్షకు ఒకే విద్యార్థిని హాజరు కావాల్సి ఉంది. సాధారణంగా పరీక్ష మధ్యాహ్నం 2: 30 గంటలకు మొదలవ్వాల్సి ఉండగా, 2:10 గంటల వరకు విద్యార్థిని రాకపోవడంతో ఎదురుచూసిన సిబ్బంది ఫోన్ ఆమెను పరీక్షకు రప్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2:15 నిమిషాలకు విద్యార్థిని పరీక్షా కేంద్రానికి చేరుకోవడంతో అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఆ విద్యార్థిని కోసం పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ శవ్వ శ్రీనివాస్, డిపార్ట్మెంటల్ అధికారి తండు స్వామి, ఇన్విజిలేటర్ ముత్యం వెంకన్న, పోలీసు, ఏఎన్ఎం, రికార్డు అసిస్టెంట్, అటెండర్, వాటర్ బాయ్ తో కలిపి మొత్తం ఎనిమిది మంది సిబ్బంది విధులు నిర్వహించడం గమనార్హం..

## పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులనకు ఘన సన్మానం

**- సర్పంచ్ నల్లగొర్ల రాధ,ఉపసర్పంచ్ కేతినేని చలపతి రావు,గ్రామస్తులు**



తల్లాడ మే15,సామాజిక తెలంగాణ న్యూస్...
పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు
ఎన్ లక్ష్మీ 571 వి ఉషశ్రీ 552 పి అక్షయ 541 యామిని సత్య శ్రీ 536, ఈ నందిని 535, ఎస్ సాయి 514 మార్కులు ఎన్ అయ్యప్ప 504 ఎన్ గిరి ప్రకాష్ 500,సాత్విక్ 508,మార్కులు అంజినాపురం విద్యార్థులు సాధించారు,వారిని అంజినాపురం సర్పంచ్ రాధ కృష్ణయ్య,ఉపసర్పంచ్ కేతినేని చలపతిరావు, విద్యార్థులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ..విద్యార్థులు కష్టంగా,కాదు ఇష్టంగా చదివితే మీ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోధించుతారని అన్నారు.అలాగే మీ తల్లిదండ్రుల కష్టం వృధా చేయకుండా ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బుక్స్,డిక్షనరీ లు బహుమతులుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,కిన్నెర వెంకటేశ్వరావు,కేతినేని వెంకట్రామారావు,కేతినేని నరేష్ ,వాసం సత్యం, అనుమోలు కృష్ణయ్య, చందా శ్రీనివాస్ , తెల్లబోయిన మంగమ్మ , పాలవెల్లి సత్యవతి , అంకోలు కృష్ణ,బానోతు రామోజీ,అంకోలు జోగయ్య,సాయినేని రామారావు,అంకోలు వెంకన్న,పాముల ముత్యాలరావు,నల్లగొర్ల నరసింహ,గోపి,ప్రవీణ్, మహేష్,ప్రకాష్,ఉపేంద్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భీమారం గ్రామంలో విషాదం

**-రేషన్ షాప్ డీలర్ సంతోషిని అగ్ని ప్రమాదంలో మృతి.**



సామాజిక తెలంగాణ, మంచిర్యాల జిల్లా, భీమారం మండలం.
భీమారం గ్రామానికి చెందిన రేషన్ (ఎఫ్‌పీ) షాప్ డీలర్ సంతోషిని రెడ్డి అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందారు. గత వారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఆమె తుదిశ్వాస విడిచారు. సంతోషిని మృతి వార్త గ్రామంలో విషాదాన్ని నింపింది. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు

## హుజూర్‌నగర్ ట్రాఫిక్ నియంత్రణకు మరిన్ని కఠిన చర్యలు అవసరం

**-భారీ వాహనాలను ఔటర్ రింగ్ రోడ్ వైపు మళ్లించాలని ప్రజల విజ్ఞప్తి**
**-ఇందిరా చౌక్ వద్ద నిరంతర పోలీస్ పర్యవేక్షణ కోరుతున్న ప్రజలు**
**-ఎస్సై చలికంటి నరేష్‌తో కలిసి శుక్రవారం ట్రాఫిక్ పరిశీలన**
**-పాత బస్టాండ్ నుంచి ఇందిరా చౌక్ వరకు స్వయంగా పరిశీలన**




సామాజిక తెలంగాణ
హుజూర్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించడం వల్ల రద్దీ పెరుగుతోందని, అందుకే ఔటర్ రింగ్ రోడ్ వైపు మళ్లించాలని కోరుతున్నారు. కొత్త డ్రైవర్లకు అవగాహన లేకపోవడంతో కొంతమంది లారీలు నేరుగా పట్టణంలోకి వస్తున్నాయని, దీనివల్ల ప్రమాదాల అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు. ముఖ్యంగా ఇందిరా చౌక్ వద్ద ప్రతిరోజూ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.శుక్రవారం ఎస్సై చలికంటి నరేష్ స్వయంగా పాత బస్టాండ్ నుంచి ఇందిరా చౌక్ వరకు నడుచుకుంటూ ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. రోడ్లపై హద్దులు దాటి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని హెచ్చరించి, పార్కింగ్ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్‌జయలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎస్సై చర్యలను పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

## పశువుల సంతను జనవాసాలకు దూరంగా నిర్మిచాలి ఎంపి ఈటలను కోరిన బి జె పి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరావు ,కంటేస్టేడ్ కార్పొరేటర్ గోపాల్ రెడ్డి



కూకట్పల్లి సామాజిక తెలంగాణ.
మోతీనగర్ డివిజన్ పరిధిలోని బబ్బుగూడ పశువుల సంత సమస్యపై మూసాపేట్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రజల తరఫున కూకట్ పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలిసి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. మోతీనగర్, కబీర్ నగర్, అవంతి నగర్, రామారావు నగర్ మరియు పరిసర ప్రాంతాలు వేగంగా జనావాసాలుగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో బబ్బుగూడలో కొనసాగుతున్న పశువుల సంత కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి పశువులను తరలిస్తూ కాలనీల మధ్యగా భారీ వాహనాల రాకపోకలు జరుగుతున్నందున ట్రాఫిక్ సమస్యలు, దుర్వాసనలు, పారిశుద్ధ్య లోపాలు ఏర్పడి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు.
ఈ పశువుల సంతను జనావాసాలకు దూరంగా ఉన్న ప్రాంతానికి తరలించాలని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మినీ స్టేడియం లేదా స్పోర్ట్స్ క్లబ్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ లకు కేటాయించి అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంపీ ని కోరినట్లు వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు.ప్రజల సమస్యలను పూర్తిగా విన్న ఎంపీ ఈటెల రాజేందర్ గారు ఈ అంశంపై సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు విషయం తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, నీరజ్ దుబే, కన్నోదర్, బసవరాజ్, నరసింహ, శ్రీనివాస్ రెడ్డి ,స్థానిక కాలనీల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ పర్యావరణ పరిరక్షకులు సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సురేందర్ కు అమెరికన్ యూనివర్సిటీ డాక్టరేట్

హైదరాబాద్, మే16, సామాజిక తెలంగాణ:-
ఈనెల 17న చెన్నై భారతీయ విద్యా భవన్ లో జరిగే స్నాతకోత్సవం లో డాక్టరేట్ ను అందుకోనున్న సురేందర్ పర్యావరణ పరిరక్షణ జల సంరక్షణ సహజ వనరుల సంరక్షణ లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ కు యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్స్ వారు గౌరవ డాక్టరేట్ ను తమిళనాడు చెన్నైలోని భారతీయ విద్యా భవన్ లో జరిగే అంతర్జాతీయ వేదికపై యునైటెడ్ అమెరికా యూనివర్సిటీ యూఏయు వైస్ చాన్సలర్ రిజిస్ట్రార్ తమిళనాడు ప్రభుత్వం మంత్రుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ను అందుకోనున్నారు ఈ సందర్భంగా ఆయన శ్రేయోభిలాషులు, స్నేహితులు, బంధుమిత్రులు, ప్రముఖులు, పలు సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన కృషికి తగిన గుర్తింపు వారు గతంలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ప్రముఖులచేత అవార్డులను అందుకోవడం ఎంతో సంతోషదాయకం




స్ఫూర్తిదాయకం అన్నారు వారు మరిన్ని అవార్డులు పురస్కారాలు అందుకోవాలని, అందుకుంటారని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అన్నారు. భవాని ప్రసాద్ భారతీయ ఎయిర్ ఫోర్స్, పి కృష్ణాదిశేషు కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్, డాక్టర్ జాల సత్యనారాయణ అసిస్టెంట్ డైరెక్టర్ భూగర్భ జల విభాగం ప్రత్యేక అధికారి, డాక్టర్ కిరణ్ కుమార్ ధరణికోట ఎస్వీసీ డైరెక్టర్, బండ సంగారెడ్డి ప్రముఖ స్వచ్ఛంద సేవకులు సీనియర్ జర్నలిస్ట్ ఎస్వీబీసీ, డాక్టర్ గూడూరు హరినాథ్ శ్లోక వాఫ్జన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ హెడ్మాస్టర్, ప్రముఖ స్వచ్ఛంద సేవకులు, డాక్టర్ సోలిపురం ప్రతాప్ రెడ్డి చైతన్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్, డాక్టర్ చల్లా కోటయ్య ప్రముఖ న్యాయవాది హైకోర్ట్, స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, శివకృష్ణ, సురేష్, డాక్టర్ యాదగిరి బద్దుల, పల్లెపరిమలం నీల నర్సయ్యతాత, ఎండి కాజామియా కేజీఎన్ ఎన్జీవో వ్యవస్థాపకులు తదితరులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంధకార స్థితిలోకి ప్రజలను నెట్టివేసిన బీజేపి ప్రభుత్వం

**- పెట్రో ధరల పెంపుపై ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి**
**- పెంచిన ధరలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్.**



జవహర్ నగర్ సామాజిక తెలంగాణ.
కేంద్రంలోని ఎన్.డి.ఏ. బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన పెట్రో పెంపు ధరలను వెంటనే రద్దు చేయాలని ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి డిమాండ్ చేశారు. 2026, మే-15 వ తేదీన జారీచేసిన పత్రిక ప్రకటనలో 147 కోట్లమంది భారతదేశ ప్రజలను అంధకారంలోకి నెట్టివేసే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు దుర్మార్గమైన, అమానుష ప్రజా వ్యతిరేక మైన చర్య అని ఎండగట్టారు. పశ్చిమాశియా దేశాలలో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో ఏర్పడిన సంక్షోభం వలన ఆయిల్ కంపెనీలు చేపట్టిన నిర్ణయంలో బాగమే పెట్రో ధరల పెంపు అని కేంద్ర ప్రభుత్వం అనడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ స్థాయిలో ఈరోజు ఆయిల్ చమురు సంక్షోభంలో పడడానికి అమేరికా డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ నేతాన్యాహు తోపాటు భారత ప్రదాని నరేంద్రమోదీ కూడ ఒకరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగిపోయిన నరేంద్రమోదీ, దేశాన్ని మరో నయా వలస దేశంగా మార్చి, అన్నిరకాల అమెరికా దోపిడీకి సంభందించిన ఒప్పందాలు చేసుకొన్నాడని మండిపడ్డారు. దేశ సార్వభౌమాదికారాన్ని అమెరికా డోనాల్డ్ ట్రంప్ కు తాకట్టుపెట్టి, అన్నివర్గాల ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బశారని అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిన వెంటనే ఇలాంటి అప్రజాస్వామిక చర్యలు, విధానాలతో దేశ ప్రజలను ఇంకా త్యాగాలకు సిద్ధపడాలని చెప్పడం ఇంతకన్న సిగ్గుచేటు మరోకటి ఉండదని అన్నారు. అన్నిరంగాలు తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయి, అప్పుల దేశంగా మార్చేసి, అగమ్యగోచరంలోకి వివిధ శ్రామిక, మధ్యతరగతి ప్రజలను, ఉద్యోగస్థులను నెట్టివేసిందని అన్నారు. ఇప్పటికే ఏఐ వలన అనేక సాఫ్ట్వేర్ కంపేనీలలో పనిచేస్తున్న ఉద్యగులను ఇంటికి పింపిస్తున్నారని, ఇంకా కొందరి ఉద్యోగస్తులకు వారి ఉద్యోగ భద్రతా గాలిలో దీపంలా ఊగిసలాడుతున్నారని అన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఆత్మహత్యలు, అర్థకాలి, పస్థులు, చాలిచాలని విద్య, ఉద్యోగం, ఉపాధి సౌకర్యాలు, వేతనాలు లేక తల్లడిల్లుతున్న ప్రజానీకంపై పెట్రో ధరల పెంపు మోయలేని పెనుబారం అని అని అన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యవసర ధరలతో ప్రజలు అల్లాడి పోతున్నారని అన్నారు. దీనికి తోడు పెట్రో ధరలతో ఇతర వస్తువుల ధరలు అమాంతం పెరిగి, ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీస్తాయని గుర్తుచేశారు. వెంటనే దేశంలోని బీజేపీయేతర ప్రభుత్వాలు, ప్రజలు పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను బలంగా తిరస్కరించాలని కోరారు. తద్వారా ప్రశ్నార్థకంగా మారుతున్న భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కుతో పాటు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అన్నిరకాల అప్రజాస్వామిక మతతత్వ రాజకీయ విధానాల ఫాసిజం నుండి దేశాన్ని కాపాడుకోవల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా షేక్ షావలి వ్యాఖ్యానించారు.

# గురువుల ఆర్థిక చేయూత ఆదర్శనీయం

**తల్లాడ మే 16,సామాజిక తెలంగాణ న్యూస్...**

గురువు అంటే కేవలం జ్ఞానాన్ని పంచేవాడు మాత్రమే కాదు కష్టకాలంలో కంటి తుడుపుగా మారి జీవితాన్ని నిలబెట్టే దైవ స్వరూపమని ఈ ఉపాధ్యాయులు నిరూపించారు.విద్యార్థిని అనారోగ్యాన్ని తమ ఇంటి బిడ్డ కష్టంగా భావించి ఉపాధ్యాయులంతా ఒక్కటై అందించిన ఈ ఆర్థిక సాయం కేవలం ధనం కాదు.ఆ బాలికకు ప్రసాదించిన పునర్జన్మ తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన మొగునూరి కృష్ణ, యశోద దంపతుల కుమార్తె రూప శ్రీ బిల్లుపాడు ఎంపీపీ ఎస్ లో నాలుగో తరగతి చదువుతుంది.రూపాశ్రీ ఇటీవల ప్లేట్లెట్స్ తగ్గిపోయి తీవ్రమైన అనారోగ్యానికి గురై హైదరాబాదులో నిలోఫర్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటుందని విషయం తెలుసుకున్న మండలానికి చెందిన ఉపాధ్యాయులు పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఆ



విద్యార్థిని రూ.86 వేల ఆర్థిక సహాయాన్ని మండల విద్యాశాఖ అధికారి నెమ్మకంటే దామోదర ప్రసాద్ చేతుల మీదుగా రూప శ్రీ కుటుంబ సభ్యులకు అందజేశారు. తోటి వారికి సహాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఉందనే విషయాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన ఉపాధ్యాయుల ఉదారత అందరికీ ఆదర్శనీయమని మండల ప్రజలు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీ ఎస్ మండల అధ్యక్షులు ఉంగరాల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి అద్దంకి గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్‌లో చేరిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి

**-వడ్లకొండ రాజేష్‌కు ఆత్మీయ ఆహ్వానం పలికిన ఎమ్మెల్సీ కవిత.**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 16, (సామాజిక తెలంగాణ):**

చెన్నూరు నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రజాదరణ కలిగిన నేత వడ్లకొండ రాజేష్ శనివారం టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో టీఆర్ఎస్ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత సమక్షంలో ఆయన టిఆర్ఎస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. మంచిర్యాల జిల్లా నాయకులు కొరకొప్పుల మహేష్ గౌడ్ చొరవతో రాజేష్‌తో పాటు పలువురు నాయకులు కవిత ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్లకొండ రాజేష్ ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. పార్టీ బలోపేతం కోసం పూర్తి కృతనిశ్చయంతో, చిత్తశుద్ధితో పనిచేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కవిత కండువా కప్పి పార్టీలోకి





సాదరంగా ఆహ్వానించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత దగ్గరవ్వాలని నూతనంగా చేరిన నాయకులకు దిశానిర్దేశం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను, స్వర్ణయుగం తరహా అభివృద్ధిని గడపగడపకు తీసుకెళ్లాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొరకొప్పుల మహేష్ గౌడ్, ఆర్ సురేష్, వేముల సాయి కుమార్ గౌడ్, మహిళా నాయకురాలు సంధ్య రాణి, సోదరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో బర్రెలు దొంగతనం చేసిన ముగ్గురు వ్యక్తుల రిమాండ్

**-పది బర్రెలు,ఒక దూడ, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం**

**భువనగిరి రూరల్,మే 16 సామాజిక తెలంగాణ**

మే నెల 12 వ తేదీ నాడు బొల్లేపల్లి గ్రామానికి చెందిన గొర్ల సత్తయ్య ఒక బర్రె ను గుర్తుతెలియని దొంగలు దొంగిలించుకొని వెళ్లినారనే ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తుండగా, మరుసటి రోజు అనగా 13 వ తేదీన పిన్నిశీటి భగవంత్ రెడ్డి కి చెందిన మరొక బర్రె దొంగిలించబడిందని పిర్యాదు రాగా, పై ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా, దర్యాప్తులో భాగంగా భువనగిరి రూరల్ పోలీస్ వారికి గజ్వేల్ లో దొంగలించిన బర్లను అమ్ముటకు ప్రయత్నిస్తున్నారని సమాచారం రాగా, వెంటనే భువనగిరి రూరల్ పోలీస్ యస్ ఐ, క్రైమ్ సిబ్బంది తో కలిసి గజ్వేల్ వెళ్ళి వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి వారిని విచారించారు. ఆ విచారణలో షేక్ మహబూబ్ , లేబర్, యాదాద్రి భువనగిరి జిల్లా, భోంగీర్ మండలం తాజ్‌పూర్ గ్రామం, పోతిరెడ్డి మల్లారెడ్డి,, లేబర్ పని , యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామం, . 3. ధరావత్ హట్టు, వ్యాపారం: కాటిల్, లంబాడా గ్రామం. తుర్కపల్లి మండలం. వీరిలో మహబూబ్ అనే వ్యక్తి కర్మపట్ల లోని ఒక ప్రైవేటు కంపనిలో పని చేస్తూ, అదే కంపెనీ లో పని చేస్తున్న పోతిరెడ్డి మల్లారెడ్డి తో పరిచయం పెంచుకొని, వీరిద్దరు కలిసి బర్ల దొంగతనం చేయాలని నిర్ణయించుకొని, దొంగతనం చేసిన బర్లను వీరికి తెలిసిన నాగాయపల్లి తాండకు చెందిన బర్ల వ్యాపారి ధరావత్ హట్టు కి అమ్మాలని నిర్ణయించుకొని, ఈ విషయాన్ని హట్టు కి తెలపగా అతను సరే అని




చెప్పగా, వారిద్దరూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని గ్రామాలలో సంచరిస్తూ, మొదటగా జనవరి నెలలో బీబీనగర్ మండలం గూడూరు గ్రామ శివారులో ఒక బర్రె, దూడని, రెండవసారి ఏప్రిల్ నెలలో బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ శివారులో ఒక బర్రెను, మూడవసారి అదే నెలలో బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ శివారులో ఒక బర్రెను, నాలుగోసారి అదే నెలలో బీబీనగర్ గ్రామ శివారులో ఒక బర్రెను,ఐదవసారి మే నెలలో బీబీనగర్ మండలం లోని జమీలాపేట గ్రామ శివారులో ఒక బర్రెను, ఇలా పలు దఫాలుగా బీబీనగర్ మండల,పరిధిలో మొత్తం 5 బర్రెలు, ఒక దూడను దొంగతనం చేయగా బీబీనగర్ పి యస్ లో కేసులు నమోదై నాయి. అదే విధంగా మే నెల మొదటి వారంలో వలిగొండ,మండలం లోని అర్రూరు గ్రామ శివారులో రెండు బర్రెలను, తరువాత అదే నెలలో వలిగొండ మండలం లోని టేకుల సోమారం గ్రామ శివారులో ఒక బర్రెను,ఇలా పలు దఫాలుగా వలిగొండ మండల పరిధిలో మొత్తం 3 బర్రెలు దొంగతనం చేయగా వలిగొండ పి యస్ లో కేసులు నమోదై నాయి.మే నెల 12, 13 తేదీలలో భువనగిరి రూరల్ పి యస్ పరిధి లోని బొల్లేపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో రెండు బర్రెలను దొంగతనం చేశారు. ఇలా మొత్తం పది బర్రెలు, ఒక దూడను దొంగిలించి, పై ముగ్గురు వ్యక్తులు దొంగిలించిన బర్రెలను గజ్వేల్ లో అమ్ముతుండగా మేము వారిని పట్టుబడి చేసి విచారించగా నేరం అంగీకరించారు. నేరస్తుల వద్ద నుండి పది బర్రె లు, ఒక దూడ,షేక్ మహబూబ్ వద్ద ఉన్న ఒప్పో - ఏ5 మొబైల్ ఫోన్ ,మల్లారెడ్డి వద్ద ఉన్న వివో వై19 మొబైల్ ఫోన్ ధరావత్ హట్టు వద్ద ఉన్న వివో వై21టి మొబైల్ ఫోన్ స్వాధీనం,చేసుకోని నేరస్తులను జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగిందని భువనగిరి సబ్ డివిజన్ డిఎస్పి రవీందర్ తెలిపినారు. ఈ కేసు లో కృషి చేసిన భువనగిరి రూరల్ ఎస్ ఐ కె,శివ శంకర్ రెడ్డి ని క్రైమ్,హెడ్ కానిస్టేబుల్ నారాయణరెడ్డి, కానిస్టేబుళ్ళు నరేందర్, చెన్నకేశవులు, సి డి ఆర్ ఎనాలిసిస్ కానిస్టేబుల్ హరీష్ మరియు ఇన్వెస్టిగేషన్ లో సహకరించిన స్టేషన్ రైటర్స్ హెడ్ కానిస్టేబుల్ అశోక్ రెడ్డి,కానిస్టేబుల్ లింగస్వామి ని భువనగిరి సబ్ డివిజన్ డిఎస్పి రవీందర్ భువనగిరి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏన్ చంద్రబాబు, భువనగిరి రూరల్ ఎస్ హెచ్ ఓ ఎం అనిల్ కుమార్ అభినందిచారు.

## కాల భైరవ స్వామి ని దర్శించుకున్న టి పి సి సి అధికార ప్రతినిది డా సత్యం శ్రీరంగం



**కూకట్పల్లి సామాజిక తెలంగాణ.**

జీడిమెట్ల లో కొలువైన కాలభైరవ స్వామి వారిని దర్శించుకొని పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ఇందుమతి దంపతులు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సత్యం శ్రీరంగం దంపతులను శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకుఅందించారు. ఈ కార్యక్రమంలో సహచర మిత్ర బృందం, ఆలయక కమిటీ సభ్యులు, స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.లి

## లెనిన్ నగర్ లో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డివిజన్ కార్పొరేటర్ తాళ్లపల్లి యుగంధర్



**మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

స్థానిక లెనిన్ నగర్ లో ఈరోజు RP కౌసల్య ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ తాళ్లపెల్లి యుగేందర్ పాల్గొనడం జరిగింది .

## సర్వీసు రోడ్ అడ్డంకులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



**కూకట్పల్లి సామాజిక తెలంగాణ.**

శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పి ఎ సి చైర్మన్ వివేకానంద నగర్ డివిజన్ మెయిన్ రోడ్డు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుంచి వివేకానంద చౌరస్తా వరకు సర్వీస్ రోడ్డు గురించి మిగిలిపోయిన రోడ్డు గురించి ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను ఎలక్ట్రిసిటీ అధికారులను ట్రాఫిక్ పోలీస్ అధికారుల సమక్షంలో రోడ్డుపై ఉన్న పోల్స్ ను నేమ్ బోర్డులను ముందుకు వచ్చిన షెడ్లను తొలగించవలసిందిగా సూచించారు ఎమ్మెల్యే పిలుపుమేరకు షాపు ఓనర్ ముందున్న బోర్డులను పైపులను తొలగించి సర్వీస్ రోడ్డు పూర్తి చేయడానికి ఎమ్మెల్యే కి అధికారులకు సహకరిస్తామని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో టిపిఎస్ మధుగారు ఎలక్ట్రిసిటీ ఏఈ చైతన్య ట్రాఫిక్ పోలీసులు సిఐ పాల్గొన్నారు ఎమ్మెల్యే సూచన మేరకు త్వరలోనే మిగిలిపోయిన రోడ్డు పనులు వెంటనే చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ కమిటీ సభ్యులు జి నర్సింగ్ రావు లక్ష్మీనారాయణ కిషోర్ జి ప్రసాద్ వెంకటేశ్వరరావు కె.వి.రావు కొండారెడ్డి డి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు అధ్యక్షులు జై పురేందర్ రెడ్డి ఎమ్మెల్యే గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## రామగుండం మహిళా గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌గా తేజస్విని: ఘనంగా సన్మానించిన పేరెంట్స్ కమిటీ



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

రామగుండం మహిళ గురుకుల కళాశాలకు నూతనంగా ప్రిన్సిపాల్ గా నియమితులైన తేజస్విని మేడం గారికి అభినందనలు తెలుపుతూ గురుకుల కళాశాల అభివృద్ధికి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తమ వంతు సహకారం అందిస్తామని తెలిపిన పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపల్లి సతీష్, రామగుండం మహిళ గురుకుల కళాశాల చైర్మన్ ఉషారాణి మురళి, ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, వైస్ చైర్మన్ మాధవి, కోశాధికారి అంజలి, కార్యదర్శులు రజిత, సంధ్యారాణి పేరెంట్స్ కమిటీ నాయకులు నవీన, శైలజ, కన్నం సంపత్, జ్యోతి,ప్రియాంక, కళ్యాణి, కవిత, శిరీష, స్వాతి, మమత, సునీత, రజిని, విజయ, యమునా, స్వప్న ప్రియ, భవాని, విజయలక్ష్మి, సమత, విజయ , తదితరులు పాల్గొన్నారు

## ఎన్టిపిసి సిఐ కృష్ణ ని ఘనంగా సన్మానించిన కార్పొరేటర్ బెంద్రం సునీత రాజిరెడ్డి




మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ఈరోజు ఎన్టిపిసి లో నీ నూతనంగా విధుల్లోకి వచ్చినటువంటి ఎన్ టి పి సి సిఐ కృష్ణ కుమార్ ని ఈరోజు బెంద్రం సునీత రాజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించినారు జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెనుగొండ మల్లేష్ పల్లె హరీష్ రెడ్డి కనుక మెడలో ప్రణీత్ కుమ్మరి అంజయ్య పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసిన బండి రమేష్



కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్డ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే ఇచ్చి శాలువాతో ఆమెను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె రమేష్ ని అభినందించారు. కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని కులంలోని పేదవారు అభివృద్ధి చెందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, సాయిబాబా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి కులాల సెర్టిఫికట్ విషయం లో రెవిన్యూ అధికారులు ధ్వంద వైఖరి

**-డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ జాతీయ అధ్యక్షులు.**



కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

అగ్రకులాల కు సంబందించిన ఎకానమీకల్ వీకర్ సెక్షన్ వాళ్ళు అప్లై చేసిన వెంటనే వాళ్లకు వారి కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారు కానీ ఎస్సి కులాల్లో కొన్ని కులాలకు రెవిన్యూ డివిజన్ అధికారులకు అప్పగించడం అన్యాయం అని రెవిన్యూ అధికారుల ధ్వంద వైఖరి మార్చుకోవాలని డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ ఆరోపించారు. కూకట్పల్లి తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం శ్రీకృష్ణ మాట్లాడుతూ ఎందుకు ఇట్లా ప్రవర్తిస్తున్నారో చెప్పాలని ఒక వేల అలాంటి జవో తెలంగాణా ప్రభుత్వం ఇస్తే తమకు ఇవ్వాలని తహసీల్దార్ ను కోరారు. ఇందుకు అయన సుముఖాత వ్యక్తం చేశారు. కానీ జవో కాపీ ఇవ్వలేదు.ఎస్సి వర్గీకరణ అనంతరం గ్రూప్ 1,2,3,లో కొన్ని కులాలకు కులం సెర్టిఫికెట్ విషయం లో చాలా అన్యాయం జరుగుతుంది ఈ విషయం లో సాంఘిక సంక్షేమ మంత్రి చొరవ తీసుకొని న్యాయం చేయాలనీ మనవి చేశారు.

# ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వద్దు

**-సర్పంచ్‌లు, కార్యదర్శులకు ఎంపీడీఓ సత్యనారాయణ దిశానిర్దేశం.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 16, (సామాజిక తెలంగాణ),:
ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాల అమలులో ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపాలని ఎంపీడీఓ జి. సత్యనారాయణ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం జైపూర్ మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఈ నెలాఖరుకల్లా రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఆటంకాలు రాకుండా చూడాలని, ఎన్ఎఫ్‌బీఎస్ పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి ఆన్‌లైన్‌లో



నమోదు చేయించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనుల వద్ద మౌలిక వసతులు కల్పించి, లేబర్‌ను భారీగా సమీకరించి మంజూరైన పనులను వేగంగా పూర్తిచేయాలన్నారు. చేయూత పెన్షన్లలో బోగస్ లబ్ధిదారులను ఏరివేసి జాబితా సమర్పించాలని, ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు కఠినంగా వ్యవహరించాలని, పారిశుద్ధ్యంపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. సర్పంచ్‌లు, అధికారులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఎంపీడీఓ ఉద్ఘాటించారు.
ఈ సమావేశంలో డీఈ మిషన్ భగీరథ ఏ. విద్యాసాగర్, ఎంపీఓ శ్రీపతి బాపూరావు, ఏఈ హౌసింగ్ కాంక్ష, ఏపీఓ బి. బాలయ్యతో పాటు అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఖాతాదారుల విశ్వాసంతో దూసుకెళ్తున్న ది సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ

**- రూ.5,136 కోట్ల టర్నోవర్‌తో దేశంలోని టాప్ మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీలలో స్థానం**



కూకట్ పల్లి;
పీఎన్ఆర్ ఎంపైర్‌లో ది సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీకి చెందిన ఆరు బ్రాంచ్‌ల ఖాతాదారుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి సొసైటీ వైస్ చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్ రాజు, డైరెక్టర్లు ఏ. సోమలింగం గౌడ్, లావణ్య రేఖ, అలాగే మేనేజింగ్ డైరెక్టర్ మన్నె నరేంద్ర కుమార్ హాజరై ఖాతాదారులను ఉద్దేశించి మాట్లాడారు. సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ మన్నె నరేంద్ర కుమార్ మాట్లాడుతూ, ఖాతాదారుల విశ్వాసం, సభ్యుల సహకారం మరియు ఉద్యోగుల కృషితో సొసైటీ రూ.5,136 కోట్ల టర్నోవర్‌ను సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇటీవల ప్రారంభించిన ఎల్‌బీ నగర్ మరియు విజయవాడ ఆటోనగర్ బ్రాంచ్‌లతో కలిపి ప్రస్తుతం 44 శాఖల ద్వారా ఆరు రాష్ట్రాల్లో 1.10 లక్షలకుపైగా సభ్యులకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా విశాఖపట్టణం మధురవాడ మరియు మణికొండ ప్రాంతాల్లో కూడా త్వరలో కొత్త శాఖలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సభ్యులకు మరింత చేరువ కావడం, వేగవంతమైన సేవలు అందించడం లక్ష్యంగా విస్తరణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. దేశంలోని టాప్-3 మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీలలో ఒకటిగా ది సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ నిలుస్తోందని, పారదర్శక సేవలు మరియు సభ్యుల నమ్మకమే ఈ విజయానికి మూలమని నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు. సొసైటీ వైస్ చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్ రంగరాజు మాట్లాడుతూ, సభ్యుల నిరంతర ఆదరణతో సొసైటీ మరింత అభివృద్ధి సాధించి అధిక లాభాల దిశగా ముందుకుసాగుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఆధునిక సేవలను సభ్యులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు ఎం. మురళీకృష్ణ, జీ. తాతాజీ, ఆర్. నరేంద్ర, వి. కృష్ణమోహన్, సి. గోపీశ్రీనాథ్, వి. వెన్నెల, వై. భావన తదితరులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ఖాతాదారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**-ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి.**
**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.**




(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్)మే-16
కరీంనగర్ జిల్లా పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లక్ష్య సాధన దిశగా సమన్వయంతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆర్డీవోలు, తహసీల్దార్లతో శనివారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మ్యాపింగ్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దశను ప్రణాళి కాబద్ధంగా అమలు చేస్తూ ఎలాంటి జాప్యానికి తావులేకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి వేగవంతంగా ముందుకు తీసుకెళ్లాలని,ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.-డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలి.పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం కరీంనగర్‌లోని పద్మనగర్,ఆరేపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించేందుకు అన్ని రకాలుగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనుల పురోగతి, మౌలిక సదుపాయాలు, పెండింగ్ అంశాలపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంకా మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ఇండ్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. విద్యుత్, నీటి సరఫరా, పారిశుద్ధ్యం వంటి అన్ని సౌకర్యాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్ పనుల పూర్తి చేసే అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సమయపాలనతో ముందుకెళ్లాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి,కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్,తహసీల్దారులు లక్ష్మీ నరసింహారావు, నరేందర్ వెంకటలక్ష్మి,తదితర అధికారులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన జజూ పోలీస్ మరియు తిప్పర్తి పోలీస్ - ఇద్దరు నిందితుల అరెస్ట్ వీరిలో ఒకరు మైనర్

**-నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి..**



నల్గొండ బ్యూరో మే 16 (సామాజిక తెలంగాణ) తేది 11-05-2026 మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో తిప్పర్తి మండలం ఎర్రగడ్డ గూడెం గ్రామ కేంద్రంలోని మర్రిచెట్టు కింద కూర్చున్న చింతమల్ల సత్యమ్మ (70) అనే వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసును ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు షైన్ మోటార్‌సైకిల్‌పై వచ్చి తెంపుకొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.గౌరవనీయులైన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి నేతృత్వంలో, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక బృందం, తిప్పర్తి ఎస్సై వి శంకర్ ఆధ్వర్యంలో మరో బృందం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది. పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి దర్యాప్తు చేపట్టగా, ఈరోజు (16-05-2026) ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు నకిరేకల్ నుంచి తిప్పర్తి వెళ్లే రోడ్డుపై సీసీస్ పోలీస్ మరియు తిప్పర్తి పోలీస్ లు సంయుక్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షైన్ బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వెంటాడి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన సుమారు 30 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.

**నిందితుల వివరాలు :**

1) బాణాల హరిచంద్ర ప్రసాద్, తండ్రి కోటయ్య, వయస్సు 18 సంవత్సరాలు, వృత్తి ట్రాక్టర్ డ్రైవర్, చీమలగడ్డ గ్రామం, నకిరేకల్ మండలం.
2) మైనర్ బాలుడు.

ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాల్లో నేరస్తుల సంచారం పెరిగే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఆస్తులను రక్షించుకోవాలని డిఎస్పీ సూచించారు. అలాగే గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఇలాంటి నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. కేసును ఛేదించిన జితేందర్ రెడ్డి -- సీసీఎస్ ఇన్‌స్పెక్టర్,వి శంకర్ -- సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, తిప్పర్తి, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధన్ గిరి, నాగార్జున ప్రసాద్, పుష్పగిరి,వహీద్ పాషా,శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్స్ నరేష్,శివరాజ్,సాయి దస్తగిరి,రామ్ రెడ్డి లను డిఎస్పీ అభినందించారు.

# రైస్ మిల్లర్లపై రైతుల ఆవేదన 'అవుటన్' పేరుతో వేధింపులు

**-అదనపు కలెక్టర్‌కు కిష్టాపూర్ రైతుల ఫిర్యాదు - కఠిన చర్యలు తీసుకోవాలని వినతి.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 16, (సామాజిక తెలంగాణ): జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామ రైతులు వడ్ల తరలింపులో ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందుల గురించి జాయింట్ కలెక్టర్ రాములుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కొనుగోలు కేంద్రంలో 43 కిలోలు తూకం వేసి రైస్ మిల్లులకు పంపిన వడ్ల బస్తాలను 'అవుటన్' పేరుతో మిల్లర్లు అక్రమంగా నిలిపివేస్తున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాయ శ్రీధర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రం నుండి వచ్చిన వడ్లను 'అవుటన్' పేరుతో మిల్లర్లు బస్తాల అన్‌లోడింగ్ నిలిపివేస్తున్నారని, 100 గ్రాముల వరి ధాన్యానికి కేవలం 59, 60, 61 గ్రాముల బియ్యం మాత్రమే అవుటన్ వస్తుందని సాకు చూపి వడ్ల బస్తాలు దించుకోవడం లేదని వాపోయారు. అవుటన్‌కు రైతులకు ఏమి సంబంధం అని, అవుటన్ కోసం అప్పటికే ప్రతి బస్తాకు మూడు కిలోలు తీసుకుంటూ, మళ్లీ అవుటన్ రావట్లేదని మిల్లర్లు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రైతులను వేధిస్తున్న మిల్లర్లపై సమగ్ర విచారణ జరిపి, సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్‌ను వేడుకున్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఉప సర్పంచ్ మాయ శ్రీధర్, వార్డు సభ్యులు తాడువాయి మునీందర్ రెడ్డి, చిదురాల జైపాల్ రెడ్డి, లంబు శివారెడ్డి, తవుటం రాజమల్లు, కట్కూరి కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు, కలలు, చేతివృత్తుల పట్ల అభిరుచి పెంపొందించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్**





నల్లగొండ బ్యూరో, మే 16 (సామాజిక తెలంగాణ) విద్యార్థులు చదువుతో పాటు, కలలు, చేతివృత్తుల పట్ల అభిరుచి పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ చెప్పారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల ను పురస్కరించుకొని శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్, క్రాఫ్ట్ ,కల్చర్ పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, విద్యకు సంబంధించి అనేక పథకాలను తీసుకు వస్తున్నదని, విద్యార్థులకు యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, డైట్ చార్జీలు, మెనూను పెంచడం జరిగిందని, అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కామన్ మేనూను తీసుకురావచ్చి విద్యార్థుల పౌష్టికాహారాన్ని పెంపొందించేందుకు దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ఇటీవల ప్రభుత్వం కొత్త పథకాలను ప్రకటించిందని, వచ్చే విద్యా సంవత్సరం జూన్ లో ప్రారంభమైన తర్వాత పాఠశాల విద్యార్థులకు అల్పాహారాన్ని అందించనున్నట్లు ప్రకటించిందని చెప్పారు .అంతేకాక ప్రతి నియోజకవర్గంలో ఒకే చోట 2500 మంది విద్యార్థులు చదువుకునే విధంగా 200 కోట్ల రూపాయలు వెచ్చించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, ఈ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు చదువుకోవచ్చని, చదువుతోపాటు, క్రీడలు, ఇతర అన్ని రకాల నైపుణ్యాలు అభివృద్ధి పరుచుకునేందుకు ఈ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లులకు పట్టుదల ఎక్కువగా ఉంటుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులను పాఠశాలలకు తీసుకువెళ్లే ముందు తల్లిదండ్రులతో పాటు, పిల్లలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే పాఠశాల యాజమాన్యాలు స్కూల్ జోన్లను ఏర్పాటు చేసి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రాష్ట్రప్రభుత్వం రోడ్డు భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, చిన్నప్పటి నుండే రోడ్డు భద్రతపై పిల్లలకు అలవాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నల్గొండ జిల్లాలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా జిల్లాకు సంబంధించిన విద్యార్థులు వివిధ రకాల హోదాలలో ఉండటం గమనించాలని ,ఈ గొప్పతనం తల్లులకు దక్కుతుందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి, ఎంఈవోలు, ఉపాధ్యాయులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మెగా మెడికల్ క్యాంప్ కు మంత్రి పొంగులేటి ని ఆహ్వానించిన యలమంచిలి ఉదయ కిరణ్



కూకట్పల్లి సామాజిక తెలంగాణ. మెగా మెడికల్ క్యాంపుకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు ఇన్ఫర్మేషన్ ఒ పబ్లిక్ రిలేషన్స్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానించిన యలమంచి ఉదయ్ కిరణ్ ఈ నెల 23వ తేదీన మియాపూర్ బీకే ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు ఇన్ఫర్మేషన్ ఒ పబ్లిక్ రిలేషన్స్ శాఖల మంత్రి, ప్రజాసేవా పంథాలో అగ్రగామి నాయకుడు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మరియు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. సమాజంలోని ప్రతి వర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ మెగా మెడికల్ క్యాంపులో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య సూచనలు,ఉచిత వైద్యం,అవసరమైన మందులను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు , శరత్ , రాధాకృష్ణ , ప్రవీణ్ , వంశీ , శివ మరియు ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ పూర్తి సహకారాన్ని అందించినట్లు తెలియజేసారు

# రసాయనిక ఎరువులకు స్వస్తి పలకండి

**-సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లండి - సర్పంచ్ ఫయాజ్ పిలుపు.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 16, (సామాజిక తెలంగాణ): భూసారాన్ని కాపాడుకోవాలంటే రైతులు రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని ఇందారం గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ పిలుపునిచ్చారు. శనివారం ఇందారం రైతు వేదిక వద్ద నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఫయాజ్ మాట్లాడుతూ నేలతల్లిని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉంది, రసాయనాల వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతులు పాటిస్తేనే మన పొలాలు సారవంతంగా ఉంటాయి అని అన్నారు. నేలతల్లిని విషతుల్యం చేస్తున్న రసాయనాలకు స్వస్తి పలికి ప్రకృతి వ్యవసాయం చేస్తేనే భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించగలమని ఉపసర్పంచ్ ఎల్కటూరి శివ సూచించారు. శాస్త్రవేత్త స్రవంతి మేడం రైతులకు సేంద్రియ వ్యవసాయంలో మెళకువలు, చీడపీడల నివారణకు ప్రకృతి సిద్ధమైన పద్ధతులపై విలువైన సలహాలు, సూచనలు అందించారు. రైతులు సందేహాలు అడిగి తెలుసుకున్నారు.రైతుల ముంగిటకే వచ్చి శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం హర్షణీయమని రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రణీతతో పాటు వ్యవసాయ అధికారులు, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ

**-జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ.**



(కరీంనగర్ జిల్లా బ్యూరో/ సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి) కరీంనగర్ జిల్లాలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించబడింది.ఈ ర్యాలీని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూడడం,దోమల నివారణ చర్యలు చేపట్టడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిటీసీఓ డాక్టర్ రవీందర్ రెడ్డి,డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజగోపాల్,శ్రీనివాస్ డెమో,రాజగోపాల్ పరిపాలన అధికారి,శ్రీనివాస్ హెచ్ ఇ ఓ లు, కైక హెల్త్ ఎడ్యుకేటర్ ,ఆరోగ్య శాఖ సిబ్బంది,ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు,ప్యారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 3 గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**-చివరి గింజ వరకు ధాన్యం కొంటాం**
**రైతులకు భరోసా ఇచ్చిన ప్రభుత్వ విప్**





నల్గొండ బ్యూరో మే 16 (సామాజిక తెలంగాణ)

నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం తాటికల్, మంగళ్ పల్లి మరియు కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తరలింపు పరిస్థితులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్రాల వద్ద ఉన్న రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే భరోసా: "రైతులు ఎవరూ అధైర్యపడవద్దు. ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుంది. ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తోంది. 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలపై విమర్శ: "కొన్ని ప్రతిపక్ష పార్టీలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో జూన్ నెల వరకు కూడా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా నిర్వహించలేదు. కానీ మా ప్రభుత్వం రైతు పక్షాన నిలబడి పనిచేస్తోంది" అని అన్నారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు హెచ్చరిక: "రైతుల వద్ద నుంచి ఎవరూ డబ్బులు తీసుకోవద్దు. దళారుల ప్రమేయం ఉండకూడదు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే నా దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావాలి" అని సూచించారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆది జాంబవ సంగం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



మందమర్రి మే 16, (సామాజిక తెలంగాణ):

మందమర్రి మార్కెట్లో శనివారం ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది జాంబవ సంఘం అధ్యక్షులు కంబాల రాజనర్సు మజ్జిగ పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వల్ల స్థానికలకు మజ్జిగను అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. స్థానికులు మజ్జిగను సేవించారని పలువురు ఆది జాంబవ సంఘం చేస్తున్న కృషిని కొనియాడారని,ఎండలు ఎక్కువగా ఉన్నందువల్ల ఉదయం 11 నుండి సాయంత్రం నాలుగు గంటల లోపు అత్యవసరమైతేనే తప్ప బయటికి రావద్దని పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంఘం సభ్యుడు కూతురి పుట్టిన రోజు సందర్భంగా ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దాసరి రాజనర్సు.తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకరించాలి

**- ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్**



ఆమనగల్లు, మే 16 (సామాజిక తెలంగాణ):

స్వీయ గణన చేసుకుని ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లకు గ్రామ ప్రజలు సహకరించాలని ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ అన్నారు. శనివారం జనగణనలో భాగంగా ఎన్యుమరేటర్లు మేడిగడ్డ తండాలోని నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ.. ఈ నెల 14 నుంచి జూన్ 9 వరకు ఇంటింటి జన గణన నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు స్వప్న, సంతోషి రాథోడ్ తదితరులు ఉన్నారు

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

**-నగర మేయర్ కొలగాని శ్రీనివాస్.**



(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్)మే-16

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు విభిన్న రంగాల్లో రాణించాలని, భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. భారతదేశంలో సాంస్కృతిక వారసత్వానికి కళలకు నిలయమని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందున్నప్పుడే వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోగలరని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ తానాజీ వాకడే,జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో విద్యార్థుల అభివృద్ధి కోసం జిల్లా యంత్రాంగం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆర్ట్ క్రాఫ్ట్ మేళా వంటివి ఏర్పాటు చేశామని తెలిపారు. డ్రాయింగ్ కాంపిటీషన్,కళా ఉత్సవ్ వంటి కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారని పేర్కొన్నారు. విభిన్న రంగాల్లో అనేక శిక్షణలు ఇప్పించామని అన్నారు. రానున్న విద్యా సంవత్సరంలోనూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా పలు కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఆర్ట్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. జవహర్ బాల భవన్, కస్తూరిబా పాఠశాలలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ తానాజీ వాకడే,మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్,మేయర్ కొలగాని శ్రీనివాస్,సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్లు డి.శ్రీనివాస్,అశోక్ రెడ్డి,మిల్కూరి శ్రీనివాస్,ఉమారాణి,జవహర్ బాల భవన్ సిబ్బంది మంజుల,శ్రీధర్,రాధాకృష్ణ పాల్గొన్నారు.

# పావలా శ్యామలకు దిల్ రాజు భరోసా

**-అనాథ కాదు.. వైద్య ఖర్చులు మావే**
**దిల్ రాజు పీఏ**
**- సోషల్ మీడియా వదంతులు నమ్మొద్దు**
**-ప్రసాద్ ఆసుపత్రిలో చికిత్స..**
**మెరుగుపడుతున్న ఆరోగ్యం**

కూకట్‌పల్లి, : సామాజిక తెలంగాణ.

వయసు మీద పడి అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలను ఎవరూ పట్టించుకోవడం లేదంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నిర్మాత దిల్ రాజు పీఏ తీవ్రంగా ఖండించారు. ఆమె ఒంటరి కాదని, వైద్య ఖర్చులతో సహా ఆమెకు ఎదురయ్యే ప్రతి ఇబ్బందిని దిల్ రాజు దగ్గరుండి చూసుకుంటారని స్పష్టం చేశారు. దిల్ రాజు స్వయంగా వైద్యులతో మాట్లాడి శ్యామల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారని ఆయన వెల్లడించారు. దశాబ్దాల పాటు తెరపై ప్రేక్షకులను నవ్వించిన ఓ వృద్ధ నటి పట్ల కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేయడం బాధాకరమని, ఇలాంటి అపోహలు సృష్టించడం తక్షణం ఆపాలని విజ్ఞప్తి చేశారు . ప్రగతి నగర్‌లోని ప్రసాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్యామల



పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తాజాగా విడుదల చేసిన హెల్త్ బులెటిన్‌లో వెల్లడించారు. రక్తపోటు, గుండె సమస్యలు, పార్కిన్సన్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు సక్రమంగా మందులు వాడకపోవడం వల్లే ఆమె పరిస్థితి విషమించిందని వైద్యులు తెలిపారు. తీవ్రమైన కడుపునొప్పి, ఇతర జీర్ణకోశ సమస్యలతో మే 16 ఉదయం ఆసుపత్రిలో చేరిన ఆమెకు అక్యూట్ సివియర్ గ్యాస్ట్రైటిస్ ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లో కొన్ని సమస్యలు బయటపడటంతో మెరుగైన నిర్ధారణ కోసం సీఈసీటీ అబ్డామెన్ స్కాన్ చేయనున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఐవీ ఫ్లూయిడ్స్ ద్వారా ఆమెకు అత్యవసర చికిత్స అందిస్తున్నామని, తమ వైద్యానికి ఆమె సానుకూలంగా స్పందిస్తున్నారని డాక్టర్ నవ్యపేర్కొన్నారు. ఒకప్పటి నటి ఒంటరిగా అనారోగ్యంతో పోరాడుతున్న తరుణంలో, ఆమెకు అండగా నిలబడి దిల్ రాజు చూపిన చొరవ పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# మే 16 బేగంపేట్ (సామాజిక తెలంగాణ)మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో 'మీ సురక్ష' బృహత్తర కార్యక్రమం ప్రారంభం మీ సేఫ్టీ మా ప్రధాన లక్ష్యం సుమతి ఐపీఎస్

**- నేటి నుంచే 28 పోలీస్ స్టేషన్ల పరిధిలో ముమ్మర తనిఖీలు**
**- ఇళ్లలో పనిచేసే సిబ్బంది, వాచ్‌మెన్లు, డ్రైవర్ల వివరాల నమోదు తప్పనిసరి**
**- డిజిటల్ పద్ధతిలో 'హాక్ఐ ఆల్ట్రా' (Hawk-eye ULTRA) యాప్ ద్వారా డేటా సేకరణ**
**- శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా కమిషనరేట్ వినూత్న అడుగు**



హైదరాబాద్ (మల్కాజ్‌గిరి):

నగరంలో వేగంగా విస్తరిస్తున్న నివాస ప్రాంతాలు, మారుతున్న నేరాల సరళిని అరికట్టేందుకు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ ఒక వినూత్న ప్రజా రక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నివాస కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసే లక్ష్యంతో లి'మీ సురక్ష' (MEE SURAKSHA) పేరిట ఇళ్లలో పనిచేసే సహాయకులు, డ్రైవర్లు, వాచ్‌మెన్లు, ఇతర సిబ్బంది సమగ్ర వివరాల సేకరణ, ధృవీకరణ (ఎన్యూమరేషన్ & వెరిఫికేషన్) డ్రైవ్‌ను శనివారం (మే 16) అధికారికంగా ప్రారంభించారు. కమిషనరేట్ పరిధిలోని మొత్తం 28 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లలో ఒకేసారి ఈ బృహత్తర కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది.

**550 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు**

ఈ కమ్యూనిటీ పోలీసింగ్ చొరవలో భాగంగా కమిషనరేట్ వ్యాప్తంగా ఉన్న మొత్తం పోలీస్ బలగాలు రంగంలోకి దిగాయి. దాదాపు 550 ప్రాంతాల్లోని నివాస కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లు, మధ్య, అల్ప ఆదాయ వర్గాల గృహ సముదాయాలలో ఏకకాలంలో ఈ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. కాలనీ సంక్షేమ సంఘాలు (RWAs), అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు, స్థానిక వాలంటీర్ల క్రియాశీలక భాగస్వామ్యంతో పోలీస్ స్టేషన్ సిబ్బంది సెక్టార్ల వారీగా ఈ తనిఖీలు చేపడుతున్నారు .

**ఎవరెవరి వివరాలు సేకరిస్తారంటే..**



నివాస గృహాలలో మరియు అపార్ట్‌మెంట్లలో వివిధ సేవలందిస్తున్న కింది సిబ్బంది వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేస్తారు:
ఇంటి సహాయకులు (Domestic Helpers / Maids) వంటమనుషులు (Cooks / Servants)
వ్యక్తిగత, వాహన డ్రైవర్లు (Drivers)
వాచ్‌మెన్లు, సెక్యూరిటీ గార్డులు (Watchmen / Security Guards) తోటమాలి (Gardeners)
కేర్‌టేకర్‌లు (Caretakers) పూర్తి డిజిటల్ విధానంలో నమోదు సేకరించిన సమాచారాన్ని పకడ్బందీగా భద్రపరిచేందుకు పూర్తి డిజిటల్ సాంకేతికతను వాడుతున్నారు. 'హాక్ఐ ఆల్ట్రా' (Hawkeye ULTRA) యాప్‌లిలి ద్వారా మరియు గూగుల్ ఆధారిత ఆన్‌లైన్ సెల్ఫ్-రిజిస్ట్రేషన్ ఫారాల ద్వారా ఈ డేటాను డిజిటలైజ్ చేయనున్నారు. ప్రజలు గూగుల్ ప్లే స్టోర్ నుండి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని లేదా నేరుగా ఆన్‌లైన్ లింక్ (https://forms.gle/stsHXNERcQY5WZ8k6) ద్వారా కూడా వివరాలు సమర్పించవచ్చని పోలీసులు తెలిపారు.

**మీ సురక్ష' ప్రధాన లక్ష్యాలు:**

రక్షణ వలయం:లి నగరంలో ఒంటరిగా ఉండే వృద్ధులు, మహిళలు, పిల్లల భద్రతను మెరుగుపరచడం. నేరాల నియంత్రణ:లి ఆస్తి నష్టం కలిగించే నేరాలు, వ్యవస్థీకృత నేరాలను ముందుగానే అరికట్టడం.

నేర పరిశోధన:లి ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగినప్పుడు నిందితులను త్వరగా పట్టుకునేందుకు, నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఖచ్చితమైన డేటాబేస్ రూపొందించడం. పోలీస్-ప్రజా బంధం: అవగాహన సదస్సులు, కమ్యూనిటీ మీటింగ్‌ల ద్వారా పోలీసులకు, ప్రజలకు మధ్య సమన్వయాన్ని పెంచడం. ఈ భద్రతా డ్రైవ్‌ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి IPS పిలుపునిచ్చారు. నివాస కాలనీలు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ల ప్రతినిధులు తమ పరిధిలోని సిబ్బంది వివరాలను నమోదు చేయించి, తమ కాలనీలను సురక్షితంగా మార్చుకోవడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి శ్రీధర్ IPS, ఏసీపీలు, సిఐ,ఎస్ఐలు మహావీర్ ఫామ్ గ్రో గేటెడ్ కమ్యూనిటీ ప్రకాష్ నగర్ బేగంపేట్ ప్రెసిడెంట్ శ్వేత, వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా సెక్రటరీ సమరేంద్ర కుమార్, జనరల్ సెక్రటరీ వినయ్, ట్రెజరర్ జితిన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కమిటీ సభ్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దేశం కోసం ధర్మం కోసం మోడీ ఇచ్చిన బంపర్ ఆఫరే. ఈ పెట్రోలియం ధరలు

**-పెట్రోలియం ధరల పెంపును నిరసిస్తూ కళ్ళకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిలబడి సిపిఐ నిరసన**




**నేరేడుచర్ల /సూర్యపేట/ సామాన్య తిలంగ న్యూస్ /మే 16**
దేశంలో సరిపడా పెట్రోల్ నిల్వలు ఉన్నాయని పెట్రోల్ ఉత్పత్తుల ధరలు పెరిగే సమస్య లేదని చిలక పలుకులు పనికిన మోడీ షా ద్వయం ఇప్పుడు ఎందుకు పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచారో జాతికి సమాధానం చెప్పాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు శనివారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు వినూత్నంగా నిరసన తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ. పెట్రోలియం ఉత్పత్తుల ధరల వల్ల రవాణా చార్జీ లు పెరిగి నిత్య జీవితావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులపై ఆ భారం పడి విలవిలలాడతారని ప్రజలు పడుతున్న బాధలను చూస్తూ బిజెపి శ్రేణులు పైశాచిక ఆనందం పొందుతారని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చింది మొదలు ఈనాటి వరకు రైతులను,వ్యవసాయ కార్మికులను,పారిశ్రామిక కార్మికులను వధ పడుతున్నారని, వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేసేందుకు మూడు నల్ల చట్టాలు తెచ్చి ప్రజాగ్రహానికి గురై లేంపలు వేసుకుని భారత జాతికి క్షమాపణ చెప్పి నల్ల చట్టాలు రద్దు చేశారని మరోపక్క 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తయారు చేసి కార్మికులను అరి గోస పెడుతున్నారని ఇంకోపక్క మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ ఆ పథకాన్ని నీరుగార్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని ఇలా అన్ని రంగాల ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్న బిజెపి అంత చూసేందుకు యావత్ దేశ ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు

కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి మండల ఏఐటీయూసీ అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఆర్ గురునాథశీ పాల్గొన్నారు

# భవాని రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**-శని జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు**



**ఎలిగేడు, మే 16 సామజిక తెలంగాణ**
శని జయంతి పురస్కరించుకుని, శనివారం అమావాస్య తిథితో కలసి రావడం వల్ల ఏర్పడిన మహాయోగం సందర్భంగా ఎలిగేడు మండల కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు నువ్వుల నూనెతో శని భగవానుడికి అభిషేకాలు చేసి, ఏలినాటి శని, అష్టమ, అర్ధాష్టమ శని దోషాలు తొలగుతాయని విశ్వాసంతో మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగేంద్ర, స్థానిక గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొని శ్రద్ధాభక్తులతో పూజలు చేశారు.

# చెక్కు అందజేస్తున్న బ్యాంకు మేనేజర్ అమర్ నాయక్

**-ఎస్బీఐ భీమా చెక్కు అందజేత**



**ఎలిగేడు, మే 16 సామజిక తెలంగాణ**
ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన తొంటి లింగవ్వ ఇటీవల మృతి చెందడంతో, ఆమె కుటుంబానికి ప్రధానమంత్రి భీమా సురక్ష యోజన కింద రూ.2 లక్షల ఇన్సూరెన్స్ క్లైమ్ చెక్కును శనివారం ఎలిగేడు ఎస్బీఐ బ్యాంకు ఆవరణలో బ్యాంకు మేనేజర్ అమర్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు.తొంటి లింగవ్వ రూ.430తో ఈ ఇన్సూరెన్స్ పాలసీ చేయించుకున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ అమర్ నాయక్ మాట్లాడుతూ, "ప్రతి ఖాతాదారు ప్రధానమంత్రి భీమా సురక్ష యోజనలో చేరి కుటుంబ భద్రతను పొందాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు అకౌంటెంట్ అనూష, పెద్ది కుమార్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు .

# మిర్యాలగూడలో ట్రాఫిక్ నియంత్రణే ధ్యేయం - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, మే 16 సామజిక తెలంగాణ**
పట్టణ అభివృద్ధి, ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనడమే లక్ష్యంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు.మున్సిపల్, పోలీస్ శాఖల ఉన్నతాధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, రహదారుల విస్తరణ, పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ మళ్లింపులపై కీలక సూచనలు చేశారు.వ్యాపారస్తులు, దుకాణదారులతో మాట్లాడుతూ, "ఫుట్‌పాత్‌లపై వాహనాలు నిలపకూడదు. కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలు ఉంచాలి. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలిపితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.సాగర్ రోడ్డులో నిర్మిస్తున్న సెంట్రల్ డివైడర్ల పనులను ఎమ్మెల్యే దగ్గరుండి పరిశీలించి, పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యార్థం అత్యవసర ప్రాంతాల్లో శాస్త్రీయ యూటర్న్‌లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు."పట్టణాన్ని అందంగా, ట్రాఫిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, వ్యాపార సముదాయాలు పూర్తి స్థాయిలో సహకరించాలి" అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ డ్రైవ్‌లో మున్సిపల్ చైర్మన్ సుధా బాలు, వైస్ చైర్మన్ శిరీష నవీన్, కమిషనర్ శ్రీనివాస్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, స్థానిక సీఐలు, ఎస్సైలు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పకడ్బందీగా నిర్వహించాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



**మంచిర్యాల మే 16: (సామాజిక తెలంగాణ):**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అమలు చేయుటకు కార్యాచరణ విడుదల చేసిందని, ఇందులో భాగంగా జూన్ 15 వ తేదీ నుంచి 24వ తేదీ వరకు సంబంధిత సిబ్బందికి, అధికారులకు శిక్షణ, ఎన్యూమరేషన్ ఫారం ప్రింటింగ్ తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని,జూన్ 25 వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయడం,ఫారం పూర్తి చేసిన తర్వాత తిరిగి తీసుకోవడం జరుగుతుందని,జూలై 24వ తేదీ లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేయడం జరుగుతుందని,జూలై 31వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరుగుతుందని,జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ, జూలై 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాల పరిష్కరణ, అక్టోబర్ 1వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం మొదలయ్యే నాటికి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని,ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్ సంబంధిత ఫారం 6,7,8 దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల సంబంధించిన బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని,బూత్ స్థాయి అధికారులకు వృద్ధ, అనారోగ్య, దివ్యాంగ ఓటర్ల నమోదు విషయంపై ప్రత్యేక శిక్షణ అందించాలని తెలిపారు. ఒకే కుటుంబం సంబంధించిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మీడియా,సోషల్ మీడియా ద్వారా వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని, తప్పుడు ప్రచారాన్ని నిరోధించాలని తెలిపారు .

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ..**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురస్కరించుకొని జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సిబ్బందికి అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారులు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బచ్చు రామకృష్ణ

**వెల్దండ, మే 16 సామజిక తెలంగాణ**
మాజీ రాజ్యసభ సభ్యుడు, ప్రముఖ సంఘ సేవకుడు టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు శనివారం కర్నూలులోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "వెంకటేష్ 1999--2004, 2009లో ఎమ్మెల్యేగా, అలాగే మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా సేవలందించారు" అని గుర్తుచేశారు.కార్యక్రమంలో మల్లికార్జున సత్రం డైరెక్టర్ బచ్చు రామకృష్ణ, మిరియాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com